నిర్భయమైన వార్తల నిజరూపం

వసంతాల అక్షరోద్యమం

# నేటిధాత్రి

TELUGU DAILY

Friday 12-6-2024 Pages : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | Vol: 20 Issue: 57 Rs 6.00



20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని
20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు,
శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే
కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్





Scan QR to hear and read this news in our Netidhatri

# HarishRao Only Torchbearer For The Party Now




Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888


- It is better to give chance to Harish to lead the party
- Change of leadership is essential for the survival of BRS
- Harish is only top and acceptable leader in BRS
- He has the capacity to turn the people in favour of party
- He is only the mass leader in the party
- Harish is correct leader to set right the party at field level
- He knows well how to tackle the leaders and party workers
- He can outreach the masses
- He is the brave leader to continue fight in this adverse situation
- Harish knows well the roots of agitation
- He is familiar leader for old and new generation leaders
- He is capable to bring all on single rope
- He can take decisions acceptable to all
- Party can achieve past glory under his leadership

HYDERABAD,NETIDHATHRI :

After facing disastrous defeat in Parliament elections BRS party position fell in precarious condition. In these circumstances there are serious discussions in the party circles to make Ex. Minister, Siddipet MLA Harish Rao as BRS working president. All the leaders are expressing their opinion in unanimous that it is the right time to make Harish as party working president who has the capacity to lift the party from this downfall situation. Even though KCR is the founder and build the party, Harish acted as whole and sole of the party. KTR and Kavita were not present during the Telangana movement. At that time they were in USA. During separate state movement Harish Rao toured around entire Telangana and made the 'rose flag' to flutter in every house hold. It is necessary for everybody to change their attitude and increase their adoptability as per the situation demand. Especially it is essential for those who are in politics. There shall not be any relation between age an run for victory. Prime Minister Narendra Mode and Andhra Pradesh new Chief Minister Chandrababu Naidu are best examples for this. In case of BRS leader KCR, he can make others to run but don't know how to run himself. Not only in this age but also in any age he can't keep himself ready to run very fast to win in politics. When we are unable to move forward, giving chance to some other will become right decision for the cause of overall benefit. Then we can enjoy the victory achieved by other who encouraged for doing so. This is essential in politics. Identify the person who has leadership qualities to lead the party in future and give him a chance to become leader. This selection shall be done in careful manner such that the person whom makes choice of must have ability to build the party in future on strong foundation. At the same time you must have strong confidence on the performance of such leader and that leader must posse's agreeableness on you. If you want to unveil yourself, must increase the number of people who love and respect you with your positive approach towards them. Harish Rao is such leader remains in the party. Then one question may arise. There are KTR and Kavita in the party who are progeny of KCR. Here one important thing must keep in mind that progeny always may not useful especially agitation party like BRS. That do not means that KTR and Kavita are not warriors but it is better to have the supervision of the leader who continued since the beginning of Telangana movement. This will facilitate the party to become strong. At the same time name 'BRS' shall be changed which remain great obstruction for the sustenance of the party. Involving in National politics remains a day dream for KCR. Now Telangana people kept KCR aside. In this situation doing politics is not at all easy for him. People won't give votes for simply sitting in TVs and giving long lectures. This is proved in Parliament elections. When KCR appeared in TV lakhs of people sat before and heard what he said. But such lectures failed to receive votes from the people.

When KCR conducted bus tour large folk of masses gathered. Looking at these people all felt that BRS will receive votes like 'rain'! What happened? It has been proved that all people who attend the meeting won't give their votes. Same thing proved in Andhra Pradesh also. In AP lakhs of people attended the road shows conducted by Jagan but their presence didn't transform into votes which led to disastrous defeat of Jagan. Now he has to satisfy with 11 seats. That is the present political scenario and proved fact that presence of masses in large number will never yield votes. KCR shall recognise this fact. Once politicians felt that the presence of masses turns into votes. Now entire people attitude changed. KCR strongly needed to understand this fact. First of all he shall reshuffle the party. Especially the responsibility to run the party shall be entrusted on Harish Rao. This is the wish of an average party worker. At the beginning TRS remain very strong in position in rural areas. Committees at village, Mandal, Constituency, district and state level made the party very strong. All the JAC and party committees filled with BRS leaders. With all these committees BRS remained in strong position. Soon after coming into power in 2014, all these committees were abrogated. All leaders present in JACs become BRS leaders. With this transformation even party looked like very strong but internally party became weak. Lack of leadership appeared clearly. People also gave their votes not looking at these leaders but they wanted KCR to become Chief Minister. Even in 2019, with the fear of loss of existence of Telangana they gave their votes to BRS. This victory caused to raise egotism in KCR and he began to think that party and he are not separate. Fortitude also rose in KCR that people will give votes by looking at him. With this sedateness immediately after winning the 2019 elections, KCR made his son KTR as working president of BRS. With this act Harish Rao like leaders felt some sort of impatience which recognised by KCR and kept him aside for some period. Without giving minister post KCR delayed for some time. Like this KCR tried to keep all the systems in his hand and looked towards other leaders as his slaves.

After 2019 KCR kept all important portfolios under him and look after the administration of the state without giving preference to other leaders. In this situation all other ministers lost their importance. KCR also took unilateral decision to dismantle the existing secretariat and to construct new one in its place. In the new secretariat building he scattered away all ministers' chambers so that all of them get confused to reach there. At the same time there was no work for ministers except roaming around Pragathi Bhavan. With all these acts, the distance between Chief Minister and Ministers, Ministers, MLAs with people gradually increased. Being confined to Pragathi Bhavan there was no possibility for KCR to know about the atrocities caused by the ministers. All these circumstances made everyone remain an individual and there was no union among the ministers and MLAs. In the name of Dharani officials raised curtain for corruption and Ministers began their 'danda' with land grabbing activities. Like this, entire Telangana left in anarchy. Observing all these things, people gave their mandate against BRS and thrown KCR into dust bin. KCR also lost the seat Kamareddy where he contested. Still KCR kept all the posts along with him and don't want to come out of his house. KTR continues spoil whatever left image of the party with his loose tongue. At this juncture party workers strong wish to remove KTR from Party working president and to give that post to Harish Rao because he is mass leader and toured every village during Telangana movement and has strong grip on Telangana problems. Once with heavy rains, Kadem project washed away. Then reporters asked KTR about this mishap who replied that he didn't have any understand on this project. Then KTR just came from America and became MLA from Sirisilla and confined to that constituency only.

In ten years of period KTR didn't improved his understanding on filed level. He has toured to foreign countries and had discussions with industrialists and concentrated on industrial development. He doesn't have any understan ding on irrigation and agriculture sectors. He doesn't not aware of the problems faced by party workers at field level. Whereas Harish Rao is not like that of KTR and has clear understand on entire Telagana. He has through knowledge on region wise existing problems in the state. He knows well what people really want. On what have to do to solve their problem s also he has his own understan ding. He also knows well on how to attract people. That is why he used to continue among the masses well and considered as mass leader. He posses special craze among people and even he will run the party with his intimacy with leaders who participated in Telangana movement. He identifies every such leader who took part in agitation and has good reputa tion among such leaders. If party want to bring them under one umbrella it is only possible to Harish Rao. So it is reliable to entrust the responsibility of the party in the hands of Harish Rao.

నిష్పక్షపాతమైన వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY

శుక్రవారం 14-06-2024 పేజీలు : 10 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 20 సంచిక : 64 రూ॥ 6.00

## జస్టిస్ పీసీ ఘోష్‌ను కలిసిన హైడ్రాలజీ, నిపుణుల కమిటీ ఇంజినీర్లు..

హైదరాబాద్,నేటిధాత్రి:
కాళేశ్వరం ప్రాజెక్టు లో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ ఏడో బ్లాక్ కుంగుబాటు, పియర్స్, గేట్లు దెబ్బతినడం, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో సీపేజీలు సహా పలు సమస్యలపై విచారణ కొనసాగుతోంది. విచారణలో భాగంగా జస్టిస్ పీసీ ఘోష్ న్యాయ విచారణ కమిషన్ను హైడ్రాలజీ, నిపుణుల కమిటీ ఇంజినీర్లు కలిశారు. ఈ మేరకు రెండు వారాల లోపు మధ్యంతర నివేదిక, సాధ్యమైనంత త్వరగా పూర్తిస్థాయి నివేదికను అందించాలని రెండు కమిటీల ఇంజినీర్లను కమిషన్ ఆదేశించింది. టెక్నికల్ అంశాలకు సంబంధించిన విషయంలో



10 లో




మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

# బీజేపీ పగ్గాలెవరికి!

## బండిని భర్తీ చేసే మాటకారి తనం ఎవరిది!

- ఈటెలకంటూ ఊపందుకున్న ప్రచారం.
- చాలా సైలెంట్‌గా ప్రయత్నం చేస్తున్న అరవింద్.
- నేనున్నానంటున్న రఘునంధన్ రావు.
- కొత్తగా రామచంద్ర రావు పేరు తెరమీదకు.
- పోటీలో డికే. అరణ కూడా వున్నారు.
- ఈటెలను అడ్డుకునేదెవరు?
- ఈటెలకు బండి సహకరించేనా!
- రఘునందన్ రావుకు బండికి సయోధ్య లేదు.
- కిషన్ రెడ్డికి ఈటెలకు పొసగకపోవచ్చు.
- అరవింద్‌కు అవకాశం వచ్చేనా!
- అందరికీ అమోదయోగ్యుడు దొరికేనా!
- ప్రభుత్వాన్ని ఎండగట్టే సమర్థుడెవరు!
- ఈటెల మాటల వాడి సరిపోయేనా!
- రఘునంధన్ రావు వాగ్ధాటి పనికొచ్చేనా!
- కాంగ్రెస్, బిఆర్ఎస్ లను ఈటెల ఉతికి ఆరేయగలరా!
- చలోక్తి మాటల చాతుర్యం వున్నదెవరికీ!

హైదరాబాద్, నేటిధాత్రి:
సహజంగా జాతీయ పార్టీలకు చెందిన రాష్ట్ర శాఖ అధ్యక్షుడు కొత్తవారొచ్చినప్పుడు ఆ సమయం వరకు వున్న అధ్యక్షుడి వారసుడు ఎవరు? అన్న చర్చ జరుగుతుంది. కాని తెలంగాణ బిజేపిలో మాత్రం కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ వారసుడు ఎవరు? అన్న చర్చ జరుగుతుంది. ఇలాంటి విచిత్రమైన పరిస్ధితి ఎక్కడా జరిగి వుండకపోవచ్చు. కారణం బండి సంజయ్ తెలంగాణ బిజేపి రాజకీయాలను అంతగా ప్రభావం చేశాడనే చెప్పాలి. గతంలో ఎంతో మంది బిజేపి నాయకులు పార్టీకి ప్రాతినిధ్యం వహించినా బండి సంజయ్ లాగా పార్టీ బలం పెరిగేందుకు, పెంచేందుకు కృషి చేయలేదనే చెప్పాలి. గతంలో పొత్తు ధర్మంలో బిజేపి ఉనికి తెలంగాణలో కనిపించేది. కాని ఇప్పుడు బిజేపి గాలిలో ఏ పార్టీ పొత్తు పెట్టుకోవాలో అన్నంతగా పార్టీని బలోపేతం చేసిన నాయకుడు బండి సంజయ్ అన్నది అందరూ చెప్పే మాట ఒప్పుకోవాల్సిన మాట. అందుకే తెలంగాణ త్వరలో బిజేపికి కొత్త అధ్యక్షుడు వస్తాడు. అది బండి సంజయ్‌ను మరిపించే నాయకుడు రావాలని అందరూ అనుకుంటున్నారు. ప్రస్తుతం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డే జోడు పదువుల్లో కొనసాగుతున్నారు. సరిగ్గా ఏడాదిన్న క్రితం తెలంగాణ అధ్యక్షుడుగా బండి సంజయ్ వున్నారు. కాని అనూహ్యంగా ఆయన పదవీ కాలమైపోయిందని చెప్పి తప్పించారు. ఒక దశలో శాసన సభ ఎన్నికల దాకా బండి సంజయే పార్టీ అధ్యక్షుడుగా కొనసాగుతారని అన్నారు. కాని బండి సంజయ్‌ను మార్చారు. కిషన్‌రెడ్డిని పార్టీ అధ్యక్షుడిని చేశారు. అంతే తెలంగాణలో బిజేపి ఒక్కసారిగా కుదేలైంది. అప్పటిదాకా అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వానికి బిజేపి ప్రత్నామ్నాయం అన్నంతగా పార్టీని బలోపేతం చేయడం కోసం బండి సంజయ్ అహర్నిషలు కృషి చేశారు. గతంలో ఏ అధ్యక్షుడు చేయనంత కసరత్తు చేశాడు. తెలంగాణలో బిఆర్ఎస్‌కు ప్రత్నామ్నాయం బిజేపే, తెలంగాణలో అధికారంలోకి వస్తుందన్న నమ్మకం అందిరిలో కలిగించాడు. సంగ్రామ యాత్ర పేరుతో తెలంగానలో పాదయాత్ర కూడా చేశారు. గతంలో ఎప్పుడూ ఏ బిజేపి అధ్యక్షుడు పాదయాత్ర చేసిన దాఖలాలు లేవు. ముఖ్యంగా తెలంగాణ రాజకీయాల్లోనే ఏ నాయకుడు పాదయాత్ర చేసింది లేదు. బండి సంజయ్ పాదయాత్ర తర్వాతనే ప్రస్తుత ముఖ్యమంత్రి, పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పాదయాత్ర చేశారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాదయాత్ర చేశారు. అలా పాదయాత్రలకు కూడా తొలిసారి బండి సంజయ్ శ్రీకారం చుట్టారు. ఇప్పుడు అలాంటి నాయకుడు ఎవరున్నారు?

### తెలంగాణ కొత్త బిజేపి బాస్ ఎవరౌతారన్నదానిపై సర్వత్రా ఆసక్తి నెలకొన్నది.

తెలంగాణ బిజేపికి ఇప్పుడు మంచి మాట కారి కావాలి. ప్రజల్లోకి వెళ్లగలిగే నాయకుడు కావాలి. అన్ని వర్గాలను ఆకర్షించే తత్వం వున్న నాయకుడు రావాలి. ఇప్పటి బలాన్ని పదింతలు పెంచే శక్తి వున్న నాయకుడు కావాలి. తెలంగాణ ప్రజల భాష తెలిసిన నాయకుడు కావాలి. తెలంగాణ యాసను తనదైన శైలిలో ప్రజలకు అర్ధమయ్యే రీతిలో చెప్పగలిగే నాయకుడు కావాలి. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మీద విరుచుకుపడే నాయకుడు కావాలి. అదే సమయంలో బిఆర్ఎస్‌ను కడిగేయలగల నాయకుడు కావాలి. ప్రస్తుత ప్రభుత్వ తప్పులన ఎండగట్టే నాయకుడు కావాలి. గత ప్రభుత్వం తప్పులను ప్రజల ముందుంచే నాయకుడు కావాలి. తెలంగాణ మీద పూర్తి పట్టున్న నాయకుడు కావాలి. తెలంగాణ ప్రాంతాల మీద పట్టున్న నాయకుడు కావాలి. తెలంగాణ సమస్యలు తెలిసిన నాయకుడు కావాలి. తెలంగాణ ప్రజలు ఏం కోరుకుంటున్నారన్నది తెలుసుకొని మాట్లాడే నాయకుడు కావాలి. తెలంగాణ భూములు లెక్కలు తెలిసిన నాయకుడు కావాలి. రైతు సమస్యలు తెలిసిన నాయకుడు రావాలి. అంతే కాని ఏసి గదుల్లో కూర్చొని పేపర్లు ముందు పెట్టుకొని మాట్లాడే నాయకుడు కాదు. నిత్యం ప్రజల్లో వుండగలగాలి. అవసరమైతే పాదయాత్ర చేయగలగాలి. పల్లె నిద్రలు చేయాలి. ప్రజలను తట్టిలేపాలి. ఒక్క ఛాన్స్ ప్లీజ్ అంటే జనం నమ్మేలా వుండాలి. జనాన్ని నమ్మించేలా చెప్పగలగాలి. తెలంగాణ ఆదాయం తెలియాలి. అప్పుల గురించి తెలిసిన నాయకుడు కావాలి. రాష్ట్ర ప్రభుత్వ ఆర్ధిక స్ధితి గతుల మీద అధ్యయనం చేయగలిగే శక్తి వున్న నాయకుడు కావాలి. భవిష్యత్తులో బిజేపి తెలంగాణలో అధికారంలోకి రావాలంటే ఏం చేయాలో స్పష్టత వున్న నాయకుడు కావాలి. ప్రభుత్వం పక్కదారి పట్టిస్తున్న నిధుల మీద అవగాహన వున్న నాయకడు కావాలి. బిజేపి క్షేత్ర స్ధాయి నుంచి రాష్ట్ర స్ధాయి నాయకులతో మమేకమయ్యే నాయకుడు కావాలి. వారిని గుర్తించే నాయకుడు కావాలి. వారి చేత పార్టీన బలోపేతం ఎలా చేయాలో వ్యూహాలు రచించే నాయకుడు కావాలి. మరి అలాంటి లక్షణాలు, అన్ని అర్హతలున్న నాయకుడు ఎవరున్నారు? అయితే ఈటెల రాజేందర్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. అయినా ఈటెల రాజేందర్‌కు పగ్గాలు అప్పగిస్తారా? లేదా? అన్న దానిపై భిన్నాభిప్రాయాలున్నాయి. ఎందుకంటే ఈటెల రాజేందర్‌కు పార్టీ పగ్గాలు అప్పగించడాన్ని ముందుగా వ్యతిరేకించే నాయకుడు బండి సంజయ్ అంటున్నారు.

### తెలంగాణలో బిజేపిని ఒక ఊపుకు తీసుకొస్తున్న దశలో ఆయనను దింపేయడంలో ఈటెల రాజేందర్ పాత్ర వుందనేది అప్పట్లో జరిగిన ప్రచారం.

ఈ విషయాన్ని బండిసంజయ్ పేరు ప్రస్తావించకపోయినా, ఈటెలనుద్దేశించే అప్పట్లో వ్యాఖ్యలు చేశారన్నది అందరికీ తెలుసు. బండి సంజయ్‌ను దింపేసి, అప్పటికే కేంద్ర మంత్రిగా వున్న కిషన్‌రెడ్డిని బిజేపి చీఫ్‌గా ప్రకటించన తర్వాత బండి సంజయ్ కిషన్‌రెడ్డినైనా పనిచేయనివ్వండి అంటూ పరోక్షంగా ఈటెలకు చురకలంటించారు. తనను పదవి నుంచి తొలగించేందుకు ప్రయత్నం చేసిన ఈటెలను ప్రస్తుత కేంద్ర మంత్రి స్ధానంలో వున్న బండి సంజయ్ సూచిస్తాడని ఎవరూ అనుకోవడం లేదు. సోమవారం బండి సంజయ్, ఈటెల రాజేందర్ కలిసి అమిత్‌షాను కలిసినట్లు వార్తలు వచ్చాయి. అయితే బండి సంజయ్ మద్దతు ఈటెలకు వుందన్న పరోక్ష సంకేతాల కోసమే జరిగిందనేది కొందరి అభిప్రాయం. కాని ఎట్టిపరిస్ధితుల్లోనూ ఈటెల రాజేందర్‌కు పార్టీలో సహకారం వుంటుందని మాత్రం అనుకోలేం. ఇక బండి సంజయ్‌కు బిజేపి పగ్గాలు కోరుకుంటున్న రఘునందర్‌రావుకు కూడా మధ్య సరైన టర్మ్సలేవు. బండి సంజయ్ పాదయాత్ర సమయంలో తనకు సమాచారం ఇవ్వరని,లేదని చెప్పిన సందర్భాలున్నాయి. ఇక బండి సంజయ్ బిజేపి రాష్ట్ర చీఫ్‌గా వున్న సమయంలోనే అసెంబ్లీలో పార్టీపక్ష నేతగా రఘునందన్ ఎంత కోరినా పార్టీ పరంగా నిర్ణయం తీసుకోలేదు. నిజానికి బండి సంజయ్‌ని బిజేపిచీఫ్‌గా ఎంపిక చేయడానికి ముందు రఘునందన్ రావు పేరు బలంగా వినిపించింది. కాని అనూహ్యంగా బండి సంజయ్ పేరు తెరమీదకు వచ్చింది. ఆయనకు పదవి వరించింది. అప్పటి నుంచి రఘునందన్ రావుకు ఆ కోరిక అలాగే వుంది. ఇప్పుడు అవకాశం వచ్చింది. పైగా రఘునందన్ మంచి మాటకారి. స్పాంటేనియస్‌గా స్పందించి ఎదుటి వారిని ఇరుకునపెట్టడంలో ఆయన దిట్ట. ఇప్పుడు సరిగ్గా అలాంటి నాయకుడే బిజేపి చీఫ్ కావడం అవసరం.

### ఈటెల రాజేందర్ మంచి వక్తే అయినా ఆయన మాటలు యువతను ప్రభావితం చేయలేవు.

అదే రఘునందన్ చెప్పే మాటలు సూటిగా వుంటాయి. జనంలోకి బాగా వెళ్తాయి. యువతను ఆకర్షిస్తాయి. తెలంగాణ ఉద్యమ కారుడైనా ఈటెల రాజేందర్ కొంతమాటలు మృదుస్వభావాన్ని కలిగి వుంటాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పోటీ పడి పార్టీని బలోపేతం చేయడం అన్నది ఈటెలకు సాధ్యమయ్యే పని కాదు. కాని రఘునందన్ రావు ఎవరినా టార్గెట్ చేసి మాట్లాడే నేర్పరితనం వుంది. కాంగ్రెస్ పార్టీని ఉతికి ఆరేయగలడు. బిఆర్ఎస్ నాయకులను తూర్పారపట్టగలడు. ఇదే రకమైన దూకుడు కూడ కలిగి వున్న మరో నాయకుడు నిజామాబాద్ ఎంపి అరవంద్. అయితే అరవింద్ కూడా ఒకరకంగా సౌమ్యుడనే చెప్పాలి. ఎవరినైనా ఎదుర్కొవాలంటే మాత్రం ఆయన దూకుడు కొంత స్వాభావికంగానే వుంటుంది. బండి సంజయ్, రఘునందన్ రావు లాంటి దూకుడు ప్రదర్శించలేదు. ఇప్పుడున్న పరిస్ధితుల్లో బిజేపి చీఫ్‌గా రఘునందన్‌ను మించిన నాయకుడు ఆ పార్టీలో కనిపించడం లేదు. అయితే మహబూబ్ నగర్ ఎంపి. డి.కే. అరుణ కూడా మంచి వక్త. కాంగ్రెస్ ప్రభుత్వం మీద విరుచుకుపడాలన్నా, బిఆర్ఎస్‌ను తూర్పార పట్టాలన్నా ఆమెకు కూడా సాధ్యమే. కాకపోతే పార్టీ బలోపేతం కోసం క్షేత్ర స్ధాయిలో ఆమె పర్యటనలు చేయడం అంత సులువైనపని కాదు. అదే రఘునందన్, అరవింద్ లాంటి నాయకులు ప్రజల్లోకి చొచ్చుకొని వెళ్లగలరు. ఈటెల రాజేందర్ కూడా ప్రజల్లో మమేకమౌతారు. అందువల్ల ఈ ముగ్గురులోనే ప్రధానమైన పోటీ వుండొచ్చు. కాకపోతే ఈ ముగ్గురూ బండి సంజయ్‌కు నచ్చే నాయకులు కాదు. మరి బిజేపి అధిష్టానం ఎవరి వైపు మొగుతుందో చూడాలి. నిజానికి ఇప్పుడున్న నాయకులకన్నా సీనియర్ నాయకుడు రాజాసింగ్. మరి ఆయనకు పదవిపై ఎవరూ ఆలోచనలు చేయడం లేదు. ఎందకంటే రాజాసింగ్ దూకుడు ఒక్కోసారి పార్టీకి ఇబ్బందులు కూడా తెచ్చిపెట్టొచ్చు. అయినా బిజేపిలో ఏ అధ్యక్షుడి పదవీ కాలమైనా కేవలం మూడు సంవత్సరాలు మాత్రమే. ఐదేళ్లపాటు పొడిగించే అవకాశం లేదు. అందువల్ల ఈ మూడేళ్లకు ఎవరినో ఒకరిని ఎంపిక చేస్తారా? లేదా ఇప్పటినుంచే పోరాట యోధుడిని గుర్తించి పదవి అప్పగిస్తారా? అన్నది తేలాల్సివుంది.

# నేటిధాత్రి
TELUGU DAILY

నిష్పక్షపాత వార్తల నిజరూపం

20 YEARS ANNIVERSARY వసంతాల అక్షరోద్యమం

శుక్రవారం 14-06-2024 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 64 రూ॥ 6.00


## కేంద్ర మంత్రులుగా బాధ్యతలు స్వీకరించిన కిషన్‌రెడ్డి, బండి సంజయ్



**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
కేంద్ర మంత్రులుగా కిషన్‌రెడ్డి , బండి సంజయ్ బాధ్యతలు స్వీకరించారు. ప్రత్యేక పూజల మధ్య ఇరువురు బాధ్యతలు స్వీకరించారు. లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి రెండో సారి ఎంపీగా విజయం సాధించిన కిషన్ రెడ్డి.. ప్రధాని మోదీ క్యాబినెట్‌లో మరోసారి అవకాశం దక్కించుకున్నారు. ఆయనకు బొగ్గు, గనులశాఖ బాధ్యతలను ప్రధాని అప్పగించారు. ఈనేపథ్యంలో గురువారం ఉదయం తన చాంబర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించి, బాధ్యతలు చేపట్టారు.
అనంతరం మీడియాతో మాట్లాడుతూ దేశంలో విద్యుత్ లేకుండా ఏ పనీ కాదని కిషన్‌రెడ్డి అన్నారు. వ్యవసాయం నుంచి ఐటీ

10 లో



10 లో

## బాధ్యతలు స్వీకరించిన సీఎం చంద్రబాబు

- మెగా డీఎస్సీ...ల్యాండ్ టైటిలింగ్‌పై మలి సంతకం
- పెన్షన్ 4వేలు పెంచుతూ మరో సంతకం
- ఘనంగా స్వాగతం పలికిన అమరావతి రైతులు
- తిరుమల నుంచి నేరుగా కనకదుర్గ దర్శనం

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన జపాన్ రాయబారి సుజుకి హిరోషి



**హైదరాబాద్, నేటిధాత్రి :**
జపాన్ రాయబారి శ్రీ సుజుకి హిరోషి ఈ రోజు నన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణలో పెట్టుబడుల అవకాశాలు, ప్రభుత్వ ప్రాధాన్యతారంగాలు, ఉపాధి కల్పన అంశాలపై ఇరువురి మధ్య చర్చించారు.





## కబ్జా చేసిన ప్రభుత్వ స్థలాలు పేదలకు పంచుతాం

### సమస్యలు తీర్చేందుకే ప్రజల మధ్యకు వచ్చా : మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం జిల్లా,నేటిధాత్రి:**
గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో పేదోడి కష్టం తీర్చే ప్రభుత్వం రావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారని, ఎన్నికల సమయంలో ప్రజలు చెప్పిన సమస్యలు తీర్చేందుకే ప్రజల మధ్యకు వచ్చానని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గురువారం ఖమ్మం రూరల్ మండలం, చిన్నతండాలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ.. ఇళ్ల స్థలాలు, ఇళ్ల మంత్రిని తానే కాబట్టి రాబోయే మూడు సంవత్సరాలలోపే అర్హులైన వారికి ఇస్తామని స్పష్టం చేశారు. పాలేరు నియోజకవర్గంలో రాబోయే కొద్ది రోజుల్లోనే ఇళ్ళు ఇస్తామన్నారు. కబ్జా చేసిన ప్రభుత్వ స్థలాలు బయటకు తీసి పేదలకు పంచుతామన్నారు. గడిచిన పది సంవత్సరాల్లో కొత్త రేషన్ కార్డులు, ఆసరా పెన్షన్లు ఇవ్వలేదని ఆరోపించారు. పేదల కష్టాల్లో పెద్ద కొడుకుగా ఉండి వాటిని తీరుస్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.



## విమానయాన రంగాన్ని ఆధునీకరిస్తాం

- పేదలకు అందుబాటులోకి విమాన సర్వీసులు తెస్తాం
- కేంద్రమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రామ్మోహన్ నాయుడు
- నమ్మకంతో బాధ్యత అప్పగించిన మోడీ,చంద్రబాబులకు కృతజ్ఞతలు

10 లో

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన తెలంగాణ కమ్మ సామాజికవర్గ ప్రతినిధులు

**హైదరాబాద్, నేటిధాత్రి :**
కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ప్రజా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.
తమ సామాజికవర్గ సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రం ఇచ్చారు. వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుంది.





## రాష్ట్రంలో మహిళాశక్తి క్యాంటీన్లు

- ఏర్పాట్లపై అధికారులతో సిఎస్ సమీక్ష
- ఇతర రాష్ట్రాల క్యాంటీన్ల పనితీరుపై ఆరా

10 లో



## శకుని పాచికల్లా ఎన్నికల ఫలితాలు

10 లో

- ఇవిఎంలపై దేశవ్యాప్త చర్చ జరగాలి
- మండలిలో గట్టిగా పోరాటం చేసే దమ్ము ఉంది
- వైకాపా ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేసిన జగన్

## సీతారామ ప్రాజెక్టు పనులు పరిశీలించిన రాష్ట్ర మంత్రులు



**హైదరాబాద్ ,నేటిధాత్రి:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం అమ్మవారపల్లి సీతారామ ప్రాజెక్టు పనులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ప్రాజెక్ట్ వ్యూ పాయింట్ నుంచి పనులను పరిశీలించారు. అనంతరం వ్యూ పాయింట్ వద్ద సాగునీటి అధికారులు ఏర్పాటుచేసిన సీతారామ ప్రాజెక్ట్ ఫొటో ప్రజెంటేషన్‌ను తిలకించారు. పంప్ హౌస్ పనులను సైతం పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తయిన సీతారామ ప్రాజెక్టు పనులను సాగునీటి పారుదల శాఖ అధికారు మంత్రులకు వివరించారు.

## పగ,ప్రతీకారా రాజకీయాలకు పరాకాష్ట

- 24 గంటల కరెంట్ ఇచ్చినందుకు కేసీఆర్‌కు నోటీసులా
- సీఎం రేవంత్‌కు దాసోజు బహిరంగ లేఖ



**హైదరాబాద్,నేటిధాత్రి:**
పగ ప్రతీకార రాజకీయాల కుయుక్తులకు పరాకాష్టగా సీఎం రేవంత్ రెడ్డి పాలన మారిందని బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్

10 లో



## కేసీఆర్‌పై ఈడి కేసు నమోదు

### గొర్రెల కుంభకోణంలో విచారణ : ఎంపి రఘునందన్

**మెదక్,నేటిధాత్రి:**
మెదక్ పార్లమెంటరీ నియోజకవర్గానికి చెందిన బీజేపీ

10 లో

## టీజీ పీజీఈసెట్ ప్రవేశ పరీక్షకు 90.82 శాతం మంది హాజరు

**హైదరాబాద్ ,నేటిధాత్రి:**
టీజీ పీజీఈసెట్ -2024 ప్రవేశ పరీక్షలు విజయవంతంగా ముగిశాయి. ఈ నెల 10 నుంచి 13వ తేదీ వరకు రెండు సెషన్లలో ఆన్‌లైన్‌లో కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించారు. హైదరాబాద్‌లో, వరంగల్‌లో పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు పరీక్షలకు హాజరయ్యారు. హైదరాబాద్‌లో 18300 మంది అభ్యర్థులకు గానూ 16538 మంది హాజరయ్యారు. వరంగల్‌లో 4412 మంది అభ్యర్థులకు గానూ 4088 మంది హాజరయ్యారు. మొత్తం 90.82 శాతం మంది హాజరైనట్లు కన్వీనర్ వెల్లడించారు. ఎంఈ, ఎంటెక్, ఎం ఫార్మ్, ఎం ఆర్క్, గ్రాడ్యుయేట్ లెవల్ ఫార్మ్ డీ కోర్సుల్లో ప్రవేశాల నిమిత్తం ఈ పరీక్ష నిర్వహించినట్లు కన్వీనర్ పేర్కొన్నారు.

TS PGECET

## టీజీ లాసెట్, పీజీఎల్‌సెట్ 2024 ఫలితాలు విడుదల..

TS LAWCET

**హైదరాబాద్,నేటిధాత్రి:**
టీజీ లాసెట్, పీజీఎల్‌సెట్ 2024 ఫలితాలు గురువారం విడుదల అయ్యాయి. మధ్యాహ్నం 3.30 గంటలకు ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆర్ లింబాద్రి, ఓయూ ఇంచార్జి వీసీ దాన కిశోర్ కలిసి ఫలితాలను విడుదల చేశారు. ఫలితాల కోసం ఈ వెబ్‌సైట్ లింక్‌ను https://lawcet.tsche.ac.in క్లిక్ చేయొచ్చు.లాసెట్, పీజీఎల్‌సెట్‌కు కలిపి 20,268 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. 29,258 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. లాసెట్ ఫలితాల్లో 72.66 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు అధికారులు పేర్కొన్నారు.జూన్ 3వ తేదీన టీఎస్ లాసెట్ పరీక్షలను నిర్వహించారు. ఉదయం 9 నుంచి 10.30 వరకు మొదటి సెషన్ జరిగింది. ఇక మధ్యాహ్నం 12.30 నుంచి 2 గంటల వరకు రెండో సెషన్, సాయంత్రం 4 నుంచి 5.30 గంటల వరకు మూడో సెషన్ పరీక్షను నిర్వహించారు.

## 14న టీజీ ఐసెట్ ఫలితాలు విడుదల

**హైదరాబాద్,నేటిధాత్రి:**
టీజీ ఐసెట్ -2024 ప్రవేశ పరీక్ష ఫలితాలు ఈ నెల 14వ తేదీన విడుదల కానున్నాయి. ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆర్ లింబాద్రి, కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జి వీసీ వాకాటి కరుణ కలిసి శుక్రవారం మధ్యాహ్నం 3.30 గంటలకు విడుదల చేయనున్నారు. ర్యాంకులతో పాటు మార్కులు కూడా ప్రకటించనున్నారు. దాంతో పాటు టాప్ టెన్ ర్యాంకర్ల జాబితాను కూడా విడుదల చేయనున్నారు. ఐసెట్ ఫలితాల కోసం ఈ వెబ్‌సైట్‌ను https://icet.tsche.ac.in క్లిక్ చేయొచ్చు.తెలంగాణలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఈ నెల 5, 6 తేదీల్లో నిర్వహించిన ఐసెట్-2024 పరీక్షకు సంబంధించిన ప్రిలిమినరీ ఆన్సర్ కీని కాకతీయ యూనివర్సిటీ ఇటీవలే విడుదల చేసింది.

TS ICET



## తెలంగాణలో పాఠ్యపుస్తకాలు వెనక్కు

**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణలో పాఠ్య పుస్తకాలు వెనక్కి తీసుకోవాలని విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. బుధవారం పాఠశాలల్లో ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థులకు అధికారులు పాఠ్య పుస్తకాలు, వర్క్‌బుక్‌లు పంపిణీ చేశారు. విద్యాశాఖ వీటిలో ముందుమాట మార్చకుండా ముద్రించింది. ఇది వివాదాస్పదం కావడంతో వాటిని వెనక్కి తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చింది.



## హక్కుల సాధన కోసం కదం తొక్కిన ఆశా వర్కర్లు

**హైదరాబాద్,నేటిధాత్రి:**
హక్కుల సాధన కోసం రాష్ట్రంలో ఆశా వర్కర్లు కదం తొక్కారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ల ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా

10 లో




## గోవధ జరగకుండా చూడాలి

### జంతు వధ ఆపాలంటూ పోలీసులకు తెలంగాణ హైకోర్టు ఆదేశం..

**హైదరాబాద్,నేటిధాత్రి:**
బక్రీద్ పండగ సందర్భంగా గోవధ జరగకుండా చూడాలని తెలంగాణ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు గోవులను తరలించకుండా తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. జంతు వధ చట్టం పటిష్ఠంగా అమలు చేస్తున్నట్లు హైకోర్టుకు ప్రభుత్వ తరఫు న్యాయవాది తెలిపారు. మూడు కమిషనరేట్ల పరిధిలో 150చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఇప్పటికే గోవుల తరలింపుపై 60 కేసులు నమోదు చేసినట్లు హైకోర్టుకు న్యాయవాది తెలిపారు. ఎవరైనా జంతువుల అక్రమ వధకు పాల్పడితే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది.



## కాశ్మీర్‌లో ఉగ్రదాడులపై కేంద్రం సీరియస్

- భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ సమీక్ష
- ఉగ్రమూకలను ఏరేయాలని ఆదేశం

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
జమ్ముకశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రదాడిపై ప్రధాని నరేంద్ర మోదీ ఆరా తీశారు. అక్కడి భద్రతపై సమీక్ష జరిపారు. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఉగ్రవాదులను ఎదుర్కొనేందుకు అవసరమైన సామర్థ్యాన్ని

10 లో

నేటిధాత్రి

# జిల్లాల అనుబంధం

14-06-2024 శుక్రవారం

## ఐక్యవేదికను మూసుకో అని చెప్పడం మీకు హక్కు లేదు



**వనపర్తి నేటిధాత్రి :** వనపర్తి లో ప్రజల తరఫున సమస్యల పైన అఖిలపక్షం పనిచేస్తుందని ఐక్యవేదిక మూసుకొని అని చెప్పడం ఏ %శీ%త వరకు సమంజసమని ఒక వ్యక్తిని అఖిల పక్ష ఐక్య వేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ ప్రశ్నించారు ఈ సందర్భంగా ఐ సతీష్ యాదవ్ మాట్లాడుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో గతంలో ప్రజల తరఫున అనేక సమస్యలపై పోరాటం చేశామని గుర్తు చేశారు పత్రికలలో అవినీతి అక్రమాలు చేశారని ఎవరి పేర్లు కూడా వెల్లడించలేదని ఆయన అన్నారు వనపర్తి పట్టణంలో రాజీవ్ చౌక్ లో ఒక షాపు దగ్గర ఉంటే నన్ను ఒక వ్యక్తి దుర్భాషలాడి అవినీతి అక్రమాలకు చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి బెదిరింపులకు ఐక్యవేదిక భయపడాలని అవినీతి అక్రమాలను వెలికి తీసే ప్రజల తరఫున పోరాటం చేస్తూ ఆయన పేర్కొన్నారు.

# విచారణ జరిపిన డీఎల్పివో



**రామడుగు, నేటిధాత్రి:** కరీంనగర్ జిల్లా రామడుగు మండలంలోని గోపాలరావుపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం డిఎల్పివో రాంబాబు జిల్లా కలెక్టర్ కు ఇచ్చిన అనుమతి లేకుండా కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపడుతున్న విషయం, గ్రామ మొట్టమొదటి హనుమాన్ దేవాలయం పునర్నిర్మాణం నిలుపుదల చేయాలని గ్రామ మాజీ సర్పంచ్ కర్ర సత్యప్రసన్న చేసిన ఫిర్యాదులపై విచారణ జరిపారు. ఇరువర్గాల వాదలనలను విన్న అనంతరం కాంపౌండ్ వాల్ నిర్మాణం చేసే స్థలాన్ని, హనుమాన్ దేవాలయ ప్రాంగణంను పరిశీలించి, ఇరువర్గాల వాంగ్మూలంలను తీసుకోవడం జరిగినది. ఈకార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి, గోపాలరావుపేట గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి బండి రాజశేఖర్ రెడ్డి, పిఆర్ఎఈ సచిన్, పంచాయతీ కార్యదర్శి మహబూబ్ పాషా, నేచర్ యూత్ క్లబ్ సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాలకు సొంత భవనాలు కేటాయించాలి

➤పలు విద్యార్థి సంఘాల డిమాండ్.. ➤కొల్లాపూర్ లో బీసీ గురుకుల హాస్టల్ ముందు విద్యార్థుల తల్లిదండ్రులతో నిరసన..



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని గురుకుల పాఠశాలలను వాటికి కేటాయించిన మండలాలలో సొంత భవనాలను నిర్మించాలని బీఆర్ఎస్వి విద్యార్థి సంఘం జిల్లా నాయకుడు డి శేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, కొల్లాపూర్ నియోజక వర్గం లోని వీపన గండ్ల మండల కేంద్రంలో ఉండవలసిన ఎస్సీ గురుకుల పాఠశాలను స్థలం లేని కారణంగా కొత్తకోటలో నిర్వహిస్తున్నారని, ఎస్సీ గురుకుల పాఠశాలను తక్షణమే కొల్లాపూర్ నియోజక వర్గానికి మార్చాలని వారు డిమాండ్ చేశారు. నవాబుపేట మండలంలో ఉండవలసిన మహాత్మ జ్యోతిబాపూలే. రెసిడెన్షియల్ స్కూల్ ను జడ్చర్ల కేంద్రంలో నిర్వహిస్తున్నారని ఇలాంటి రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలు చాలా ఉన్నాయని వాటిని కేటాయించిన మండలాలలో సొంత బహునాలను నిర్మించి జిల్లాలోని విద్యార్థులకు విద్య సౌకర్యాలను కల్పించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా అద్దే భవనాలలో నిర్వహిస్తున్న గురుకులాలకు సొంత భవనం నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి బి దాస్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా నూతనంగా ప్రారంభించిన గురుకులాలకు సొంత భవనాలు లేవని తెలకపల్లి మరికొన్ని ప్రాంతాలలో గురుకులాలను కోళ్ల ఫారం షెడ్యూల్లో పాఠశాలలను నిర్వహిస్తున్నారని అన్నారు. ఇలాంటి గురుకుల పాఠశాలలను ప్రభుత్వం గుర్తించి సొంత భవనం నిర్మించాలని కోరారు. పెద్దకొత్తపల్లి, నవాబుపేట, మరికొన్ని మండలాల లో గవర్నమెంట్ స్థలం ఉన్న?ఇప్పటికీ కూడా గురుకుల పాఠశాల సొంత భవనం నిర్మాణం చేపట్టడం లేదని,నాగర్ కర్నూల్ లో డిగ్రీ మహిళ గురుకుల కళాశాలను షాద్ నగర్ కు తరలించారని, రాష్ట్రవ్యాప్తంగా అద్దె భవనాల్లో గురుకులాలను నిర్వహించడం వలన ఆటస్థలం లేక విద్యార్థులు క్రీడా రంగంలో వెనుకబడి పోతున్నారని అన్నారు. ఒక గురుకుల పాఠశాలకు ఐదు ఎకరాల్లో స్థలం కేటాయించి భవనాలను నిర్మించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాదులోని గురుకులాల సెక్రెటరీ భవనాన్ని ముట్టడిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థుల వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అండగా నిలిచిన

# జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్



**మొగుళ్ళపల్లినేటిధాత్రి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా: మొగుళ్ళపల్లి మండలం: ఇస్పేట్ గ్రామానికి చెందిన గుడిపాక దశరథం ఇటీవల ప్రమాదవశాత్తు హార్ట్ ఎటాక్ తో మరణించతో వారి కుటుంబ పరిస్థితి చాలా దయనీయంగా మారింది కనీసం తినడానికి తిండి ఉండడానికి ఇల్లు లేని పరిస్థితి వారిది విషయం తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి గారు వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి 3000 రూపాయల ఆర్థిక సాయం చేసి ఒక రైస్ బ్యాగ్ నిత్యవసర సరుకులు ఇవ్వడం జరిగింది అలాగే వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాతి పోషన్న, మొగుళ్ళపల్లి ఫౌండేషన్ మండల అధ్యక్షులు నేర్పటి అశోక్, యూత్ ఇంచార్జ్ చింతకింది రాజు, పిడుగు ఓదెలు, నేరపాటి స్వామి మరియు తదితర సభ్యులు పాల్గొన్నారు.

# కార్యకర్తల సంక్షేమం కోసం కట్టబడి ఉండే పార్టీ బీఆర్ఎస్

**బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్,కౌన్సిలర్ జిలకర మహేష్**



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** కార్యకర్తల సంక్షేమం కోసం కట్టుబడి ఉండే పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని క్యాతనపల్లి మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులు కంబగౌని సుదర్శన్ గౌడ్, ఐదవ వార్డ్ కౌన్సిలర్ జిలకర మహేష్ లు అన్నారు. ఇటీవల పాము కాటుకు గురై మృతి చెందిన ఐదవ వార్డ్ అమరవాది కి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త నంది వెంకటస్వామి కుటుంబానికి రెండు లక్షల బీమా చెక్కును అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ప్రత్యేక చొరవ చూపి త్వరితగతిన రెండు లక్షల రూపాయల చెక్కును మృతుని కుటుంబానికి అందించేలా కృషి చేశారని,ఆ చెక్కును గురువారం మృతుని కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందని అన్నారు.బీఆర్ఎస్ సభ్యత్వం తీసుకునే అందరికీ ప్రమాద బీమా కల్పిస్తున్నట్లు చెప్పారు. అధికారంలో లేనంత మాత్రాన ఇది ఆగిపోదని, భవిష్యత్ లో కూడా కొనసాగుతుందని, కార్యకర్తలు ఎవరు అధైర్య పడద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జాడి శ్రీనివాస్, స్థానికులు, గ్రామ పెద్దలు నాయకులు పాల్గొన్నారు.

## ఫిట్నెస్ లేని బస్సులను నడిపి

# పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడకండి

**కాంగ్రెస్ యువజన నాయకులు మంగి లాల్ చోహన్**




**గుండాల, నేటిధాత్రి :** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో స్కూల్ బస్సులు ఫిట్నెస్ లేకుండా రోడ్డుపైన తిరిగి పిల్లల ప్రాణాలతోచెలగాటమాడకూడదని ప్రతి స్కూల్ బస్సు తనిఖీ సమయంలో ఆఫీసర్లు ఆ బస్సు ఇంజన్ పొజిషన్ స్టెప్ ని బ్రేక్ క్లచ్ మీటర్ రీడింగ్ ఇండికేటర్లు గేర్లు పనితీరును క్షుణ్ణంగా పరిశీలించాల్సి ఉంది టైర్ల క్వాలిటీ ఎమర్జెన్సీ ఎగ్జిట్ తో పాటు టైర్ సేఫ్టీ మెజర్మెంట్ ఫస్ట్ ఎడిట్ కిట్ రేడియం స్టిక్కర్లు సీట్లు లైట్ల పనితీరును చెక్ చేస్తారు. ఈ సమయంలో ప్రమాణాలకు అనుకూలంగా లేని బస్సులను సర్టిఫికెట్ ఇవ్వకుండా తిప్పి పంపిస్తారు. అయితే ట్రాన్స్పోర్ట్ ఆఫీసులో సిబ్బంది కొరత పని ఒత్తిడి తో తూతూ మంత్రం గా కాకుండా క్షుణ్ణంగా తనిఖీ చేసి సర్టిఫికెట్ ఇచ్చి పసిపిల్లలను కాపాడాలని 15 సంవత్సరాలు దాటిన బస్సులను ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇవ్వకుండా ఉండాలని ఆర్టీవో అధికారులను కాంగ్రెస్ యువజన నాయకులు మంగిలాల్ చోహన్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# కొత్త గనుల ఏర్పాటుకు ఏఐటీయూసీ కృషి

➤కార్మికుల సొంతింటి కాలం నెరవేరుస్తాం

➤ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్



**భూపాలపల్లి, నేటిధాత్రి :** డిపెండెంట్ ఉద్యోగ వయోపరిమితి పెంచిన ఘనత ఏఐటీయూసీదేనని, సింగరేణిలో నూతన గనుల ఏర్పాటుకు కృషి చేస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్ లు అన్నారు. గురువారం కేటీకే 5ఇంక్లైన్ లో రాజ్ కుమార్, కేటీకే 1 ఇంక్లైన్ రమేష్ ద్వారా సమావేశం (గేట్ మీటింగ్)లో వారు పాల్గొన్నారు. అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ ఎండీ అసిఫ్ పాషా, పిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గంగసారపు శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమ నికి ముఖ్య అతిథిలుగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీ యూసీ జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్ కుమార్, భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిపెండెంట్ వయసు 35 నుండి 40 సంవత్సరాలు చేసిన ఘనత ఏఐటీయూసీ దేనని అన్నారు. సింగరేణి ఎన్నికల్లో మెనిఫెస్టోలో కార్మికులకు ఇచ్చిన అన్ని హామీలను తప్పకుండా నెరవేర్చే విధంగా చూస్తామన్నారు. సింగరేణి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సింగరేణిలో కొత్త గనుల ఏర్పాటు కు కృషి చేస్తామన్నారు. కార్మికులకు రావలసిన లాభాల వాటా త్వరలోనే రావడానికి పోరాటం చేస్తామని వారు పేర్కొన్నారు. కార్మికులకు స్వంత ఇంటి కలను తప్పకుండ ఇప్పించి తీరుతామని అన్నారు. రాబోయే రోజుల్లో సింగరేణి ని సమస్యల పరిష్కారానికి ఏఐ టి యు సి ఆధ్వర్యంలో పోరాటానికి కార్మికులు సిద్ధం గా ఉండాలి అని ఈ సందర్భంగా వారు కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రాంచందర్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ లు, నాగేంద్ర బాబు, రాజేందర్, తుమ్మల పెల్లి శ్రీనివాస్, సమ్మి రెడ్డి, కూరపాటి శ్రీనివాస్, చుక్కయ,ఎస్. తిరుపతి, శ్రీకాంత్ రెడ్డి, ప్రకాష్, సుధాకర్, రమేష్ రెడ్డి, సిసిందర్, రామక్రిష్ణ, శ్రీధర్, కేటీకే 1 ఇంక్లైన్లో బ్రాంచ్ నాయకులు ఎండి రాజు మహమ్మద్, నూకల చంద్రమౌళి, టెక్నీషియన్ ఫిట్ సెక్రటరీ, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ, షిఫ్ట్ ఇన్చార్జిలు, మైనింగ్ కమిటీ, సేఫ్టీ కమిటీ, టెంపుల్ కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే జోగులాంబకు రానున్న గద్వాల జేజమ్మ



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా భారతీయ జనతా పార్టీ ఎంపీ డీకే అరుణమ్మ జోగులాంబ కు రానున్నారు. గద్వాల ప్రియతమ నేత బిజెపి జాతీయ ఉపాధ్యక్షులు శ్రీమతి డికే అరుణమ్మ పాలమూరు ఎంపీగా గెలిచిన తర్వాత మొట్టమొదటిసారిగా గద్వాల జిల్లాకు రానున్నారు. జోగులాంబ అమ్మవారిని రేపు అనగా 14-06-2024 ( శుక్రవారం ) ఉదయం 9:30 నిమిషాలకు దర్శనం నిమిత్తం విచ్చేయుచున్నారు. పాలమూరు బీజేపీ ఎంపీ డీకే అరుణమ్మకు పెద్ద ఎత్తున కార్యకర్తలు ప్రజా సంఘ నాయకులు విచ్చేసి ఘనంగా స్వాగతం పలకాలని భారతీయ జనతా పార్టీ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

# ఎమ్మెల్సీగా నవీన్ రెడ్డి ప్రమాణ స్వికారం



**వనపర్తి, నేటిధాత్రి :** ఎం.ఎల్.సిగా ప్రమాణస్వీకారం చేశారు ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి టి ఆర్.ఎస్ పార్టీ తరుపున స్థానిక సంస్థల ఎం.ఎల్.సిగా ఎన్నికైన నవీన్ రెడ్డి గురువారం నాడు శాసన మండలిలో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల బలోపేతం వల్లనే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని అన్నారు. కష్టకాలంలో పార్టీ గెలుపుకోసం కృషి చేసిన జడ్పీటీసీ లకు మూసిపల్ కౌన్సిలర్లకు పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయనికి కీలకపాత్ర వహించిన నిరంజన్ రెడ్డి ని నవీన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ప్రమాణ స్వీకారానికి గద్వాల ఎం.ఎల్. ఎ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,ఎం. ఎల్.సి చల్లా.వెంకట్రామిరెడ్డి,మాజీ ఎం.పి రావుల చంద్రశేఖర్ రెడ్డి.,మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, లక్ష్మ రెడ్డి,మాజీ ఎం.ఎల్.ఎలు అంజయ్య యాదవ్ ఆల వేంకటేశ్వర రెడ్డి, అభిలాష్ రావు ఎం.ఎల్.సి నవీన్ రెడ్డి ని అభినందించారు.

# అంగన్వాడి ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం




**చిట్యాల, నేటిధాత్రి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో గురువారం రోజున అంగన్వాడీ బడి బాట కార్యక్రమాన్ని చిట్యాల గ్రామంలో జయప్రద సూపర్వైజర్ సమక్షంలో చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా పలు వీధుల గుండా ర్యాలీ నిర్వహించి రెండున్నర సంవత్సరాల నుండి 5 సంవత్సరాల వరకు పిల్లలందరిని అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని స్లోగన్స్ ద్వారా అవగాహన కల్పించనైనది. ఈ వయసు పిల్లలు శారీరకంగా, మానసికంగా ఎదగటానికి అంగన్వాడీ కేంద్రాలు తొడ్పాడుతాయి,ప్రైవేట్ స్కూల్ కి పంపించడం వల్ల ఎదుగుదల కుంటుపడిపోయి ఆర్థికంగా తల్లి తండ్రులకు నష్టం వాటిల్లుతుంది. వ్యాన్, ఆటో లలో పంపించడం వల్ల పిల్లలు భద్రంగా ఇంటికి చేరుకునేవరకు ఆందోళన చెందుతుంటారు. ఉదయం 7 గంటలకు వండిన వంటను బాక్స్ లో పెట్టి ఇవ్వడం వల్ల చల్లారిపోయి, పాడయిపోయి పిల్లలు తినలేక అనారోగ్యానికి గురవుతున్నారు. అంగన్వాడీ కి పంపించడం వల్ల బుక్స్ వేడి వేడి భోజనం ఆట పాటలతోటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడం జరుగుతుంది అని అవగాహనా కల్పించడం జరిగింది.. ముగ్గురు పిల్లలకి అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కట్కూరి పద్మ , పంచాయతీ కార్యదర్శి రవి కుమార్ గారు,స్కూల్ టీచర్స్ నీలిమ, అనిత, సుజాత వివో, అధ్యక్షురాలు శారద ,అంగన్వాడీ టీచర్స్ సంధ్యారాణి, భాగ్యలక్ష్మి, అరుణ, సుజాత, జ్యోతి ఆయా పద్మ పాల్గొన్నారు..

## పోడు భూముల ఆక్రమణలు

# వెంటనే నిలుపుదల చేయాలి

➤ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం (ఏఐటీఎఫ్) రాష్ట్ర నాయకులు ఈసం కృష్ణ



**గుండాల (భద్రాద్రికొత్తగూడెం జిల్లా), నేటిధాత్రి :** గత 40 సంవత్సరాల నుండి ఉమ్మడి గుండాల మండలంలో అనేకమంది ఆదివాసీ లు, ఇతర పేదప్రజలు ఏజెన్సీ ప్రాంతంలో పోడు భూములు సాగు చేసుకుని జీవిస్తున్నారు.

అనేక ఉద్యమాల ఫలితంగా 2006 లో కాంగ్రెస్ (యూపీఏ)ప్రభుత్వం అటవీ హక్కుల చట్టం (2006) తీసుకువచ్చి కొంతమంది సాగుదారులకు హక్కు పత్రాలు ఇచ్చారు. ఆ తర్వాత ప్రత్యేక రాష్ట్రం సాధనకోసం అనేక ఉద్యమాలతో అధికారంలోకి వచ్చిన (టిఆర్ఎస్)బిఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనులకు ప్రతి కుటుంబానికి మూడెకరాల భూమి పంపిణీ చేస్తామని వాగ్దానం చేసి ఈ వాగ్దానం అమలు చేయకపోగా అనేకమంది పోడు సాగుదారులు చేసుకుంటున్నా పోడు భూములను హరితహారం పేరుతో వేయిల ఎకరాలను స్వాధీనం చేసుకుంది. అనేక ఉద్యమాల ఫలితంగా బిఆర్ఎస్ ప్రభుత్వంకి 11 లక్షల మంది పోడు సాగుదారులు దరఖాస్తులు చేసుకోగా కేవలంనాలుగు లక్షల మందికి హక్కు పత్రాలు ఇచ్చి చేతులు దులుపుకుంది. అధికారంలోకి రాకముందు ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహా అనేకమంది మంత్రులు, కాంగ్రెస్ నాయకులు వామపక్ష, ఇతర పార్టీలు, ఆదివాసి సంఘాలు నాయకత్వంలో పోడు భూముల రక్షణ కోసంజరుగుతున్న పోరాటాలకు మద్దతు పలికారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఆళ్లపల్లి మండలంలో పెద్దవెంకటాపురం, గుండాల మండలంలో కాచనపల్లి గ్రామంలలో పోడుభూములు సాగు చేసుకుంటున్న రైతుల భూములలో ట్రెంచ్ కొడుతున్నారు. కేంద్రంలో,రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్న ఇచ్చిన హామీలు నెరవేరక పోగా అదే పాత పద్ధతులు అనుసరించి ఆదివాసీలు,ఇతరు పేదలు సాగు చేసుకుంటున్న భూములను ఆక్రమించడం అన్యాయమని ఇలానే ఆక్రమిస్తే ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం(ఏఐటీఎఫ్) ఆధ్వర్యంలో ఇతర రాజకీయ పార్టీలను, ఆదివాసి సంఘాలు మరియుకుల సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయవలసి వస్తుందని ప్రభుత్వాలను హెచ్చరించారు.

# అడవి జంతువులకు అమర్చిన ఉచ్చుల్లో దుక్కిటెద్దు



**గుండాల (భద్రాద్రికొత్తగూడెం జిల్లా), నేటిధాత్రి :** భద్రాద్రికొత్తగూడెం జిల్లా గుండాల మండలం పెద్దతోగు గ్రామంలో అడవి జంతువుల కోసం అమర్చిన ఉచ్చుల్లో 50,000 వేల దుక్కి టెద్దు మే 15 న ఉచ్చుల్లో పడి కాలు దెక్క ఉడిపోయి నడవలేక పోతుంది ఆ రైతు వ్యవసాయ సీజన్ వచ్చింది పత్తి అచ్చు దున్నలంటే ఎద్దు నడవని పరిస్థితి ఆ రైతు కన్నీరు మున్నీరు అవుతుండు ఉచ్చులు అమర్చవద్దు అమర్చిన వారిపైన కఠిన చర్యలు తీసుకుంటాం అని గుండాల సీఐ,ఎస్ఐ పలు మార్లు గ్రామంవచ్చి చెప్పడం జరిగింది కానీ ప్రజల్లో మార్పు రావడం లేదు అలాగే ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ కూడా ఉచ్చులు అమర్చ వద్దు అన్నారు. గతంలో కూడా అడవిలో గుర్తు తెలియని వ్యక్తులు కొందరు ఉచ్చులు వేయడం వల్ల ఆవు మరణించడం జరిగింది. ఉచ్చులు అడవి గోర్లు, దుప్పుల కోసం ఉచ్చులు అమర్చే వారిని కనిపెట్టి చట్టరీత్యా కేసులు పెట్టాలని బాధిత రైతు కోరారు. అడవిలో, చెలకల్లో అడవి జంతువుల కోసం ఉచ్చులు అమర్చిన వారిని కనిపెట్టి ఫారెస్ట్ అధికారులు చట్టరీత్యా కేసులు పెట్టాలని బాధిత రైతు కోరారు.

# సారా తయారు చేసే వారికి బెల్లం అమ్మితే కఠిన చర్యలు

**ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి.**

**వనపర్తి నేటిధాత్రి :** వనపర్తి నియోజకవర్గంలో పట్టణంలో సారా తయారు చేసే వారికి బెల్లం నవ సాగరం పటిక అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని వారిని బైండోవర్ చేసి జైలుకు పంపుతామని ఎక్సైజ్ సిఐ వెంకట్ రెడ్డి సెల్ 8712658881 తెలిపారు. హనుమాన్ టెకెడి గోపన్ గౌడ్ పాత షాప్ ఏరియా కొత్త బస్టాండ్ ఏరియా రామాలయం పానగల్ రోడ్డు హై స్కూల్ రోడ్డు పాత బస్టాండ్ వ్యాపారులు సారా తయారు చేసే వారికి బెల్లం నవసాగరం పటిక అమ్మే వారి గురించి సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఆయన పేర్కొన్నారు ఇతర ప్రాంతాల నుండి తక్కువ ధరకు బెల్లం తెచ్చి వనపర్తిలో వ్యాపారులకు బెల్లం సరఫరా చేస్తున్నారని అలాంటి వారిపై ఎక్సైజ్నిగా ఉంచి వారిపై చర్యలు తీసుకొని బైండోవర్ చేస్తామని ఆయన తెలిపారు. ప్రజలకు అవసరమయ్యే తెల్ల బెల్లం అమ్మకాలపై ఎలాంటి ఆంక్షలు లేవని ఆయన పేర్కొన్నారు సారా తయారు చేసే వారికి పటికి నవ సాగరం అలం ప్రభుత్వం నిషేధించిందని సీఐ పేర్కొన్నారు. సారా తయారు చేసేవారు దొరికితే వారిని అరెస్టు చేసి సారాకు ఉపయోగపడే వస్తువులను అమ్మేవారిని గుర్తించి కేసు లు నమోదు చేస్తామని సీఐ తెలిపారు.

# కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

**ఎమ్మెల్యే గండ్ర జీఎస్ఆర్**



**గణపురం, నేటిధాత్రి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్ ఆవరణలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు గురువారం మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 17 మంది కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.1,00,116/- విలువ కలిగిన చెక్కులను అందించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా మా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు గత పాలకుల కంటే భిన్నంగా అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతీ పేద కుటుంబానికి కూడా సంక్షేమ పథకాలు అందేలా చూస్తామన్నారు ఈ చెక్కుల పంపిణీలో తాసిల్దార్ మురళీధర్ ఎంపీడీవో ఎల్ భాస్కర్ ఆర్ ఐ లు దేవేందర్ రహమత్ పాషా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేపాక రాజేందర్ ఎంపీటీసీలు కాలియా సాగర్ మోటపోతుల శివశంకర్ సొసైటీ చైర్మన్లు గండ్ర సత్తిరెడ్డి కన్నేబోయిన కుమార్ మాజీ సర్పంచ్ నారగని దేవేందర్ వెంపటి భువన సుందర్ పోశాల మహేష్ దూడపాక దుర్గయ్య పాల్గొన్నారు.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
14-06-2024 శుక్రవారం

# కేంద్ర మంత్రి సంజయ్‌ని కలిసిన కీర్తి రెడ్డి సత్యపాల్ రెడ్డి



భూపాలపల్లి, నేటిధాత్రి :
ఢిల్లీలో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన బండి సంజయ్ కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బీజేపీ నాయకులు, వర్ధన్నపేట నియోజకవర్గ మాజి శాసనసభ్యులు అరూరి రమేష్ తెలంగాణ బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి సత్యపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కెనడాలో వ్యవసాయ పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే దొంతి



నర్సంపేట, నేటిధాత్రి :
కెనడాలో వ్యవసాయ పంటల సాగుపట్ల ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పరిశీలించారు. విదేశీ పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కెనడాలోని వివిధ రకాలైన వ్యవసాయ పంటలను, వారు తీసుకుంటున్న అధునాతన వ్యవసాయ పద్ధతుల గురించి అడిగి తెలుసుకున్నారు. అక్కడి వ్యవసాయ ఆధునీకరణ పట్ల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, సంబంధిత అధికారులకు వివరించనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



శాయంపేట, నేటిధాత్రి:
శాయంపేట మండలంలో చెక్కుల పంపిణీ చేశారు పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్ల కొరకు రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం పేరిట అందిస్తున్న రూ. 1,00,116 లను అందించడం జరిగింది. ఈరోజు 114 మందికి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎస్సార్ చెక్కులను అందజేసి లబ్ధిదారులతో గ్రూపు ఫోటోలు దిగారు. అనంతరం ఆయా మండలాలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. గత పాలకుల కంటే భిన్నంగా మా(కాంగ్రెస్) ప్రభుత్వం ప్రజాచేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చి తీరుతా మన్నారు. ప్రతీ పేద కుటుంబా నికి కూడా సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని ఎలాంటి పైరవీలు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా చూస్తామని అన్నారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయా మండలాల అధికారులతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# సొసైటీ మాజీ సీఈఓ మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



గణపురం, నేటిధాత్రి :
గణపురం మండల కేంద్రానికి చెందిన గురువారం రోజున సొసైటీ మాజీ సీఈఓ పోశాల మొగిలి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా వారి ఫోటోకు పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు కుటుంబం శోకసముద్రంలో ఉన్న వారి నీ పరామర్శించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వారి వెంట ఈ పరామర్శ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేపాక రాజేందర్ చెల్పూర్ సొసైటీ చైర్మన్ గండ్ర సత్తిరెడ్డి మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండి చోట మియా మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ కట్కూరు శ్రీనివాస్ పోశాల మహేష్ నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శ్రీ ఉమా మహేశ్వర స్వామి వార్షికోత్సవం



శాయంపేట, నేటిధాత్రి:
శాయంపేట మండలములోని మైలారం గ్రామం శ్రీ ఉమా మహేశ్వర స్వామి దేవాలయంలో 7 వ వార్షికోత్సవ ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు గుడా వెంకట్రాం నర్సయ్య ఆధ్వర్యంలో స్వామి వారికి ఉదయం నుండే ప్రత్యేక పూజలు చేశారు. ఈ క్రమంలో గ్రామంలోని అన్ని దేవాలయాలను అలంకరించారు. స్వామివారికి రుద్రాభిషేకం, అన్నంతో అలంకరణ చేశారు. సాయంత్రం శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం గ్రామానికి చెందిన అమ్మి రెడ్డి కొమురారెడ్డి జ్ఞాపకార్థం అతని కుమారుడు రాజు(లండన్) మహాన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఉత్సవాలలో గ్రామానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ వర్కర్స్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రేగుంట ప్రవీణ్ కుమార్




మంచిర్యాల జిల్లా, నేటిధాత్రి :
జైపూర్ మండలానికి చెందిన రేగుంట ప్రవీణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనకు గురువారం కాంగ్రెస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ షబ్బీర్ అలీ నియామక పత్రాన్ని అందజేశారు.
తనపై నమ్మకంతో కాంగ్రెస్ వర్కర్స్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# పేద విద్యార్థుల పాలిట దేవుడు సీఎం రేవంత్ రెడ్డి

➤ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన కోటూరి మానవతారాయ్, రాష్ట్ర కన్వీనర్ మేడారపు సుధాకర్



డెస్క్, నేటిధాత్రి :
ప్రభుత్వ బడులను బలోపేతం చేయటానికి కృషి చేస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డిని బుధవారం సాయంత్రం తన గృహంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించి ధన్యవాదాలు తెలిపిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ జేఏసీ చైర్మన్ కోటూరి మానవతారాయ్ మరియు రాష్ట్ర కన్వీనర్ మేడారపు సుధాకర్ లు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత నిరుద్యోగ చైర్మన్ మానవతారాయ్ మాట్లాడుతూ ఏకోపాధ్యాయ పాఠశాలలను మూసివేయకుండా ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలకు దీటుగా తీర్చి దిద్దుతామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖింప పడుతుందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థుల పాలిటి దేవుడని ఆయన అభివర్ణించారు. ఇంతవరకు ఏ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లెక్క ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దే ఆలోచన చేయలేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు కాకతీయ యూనివర్సిటీ పరిశోధక విద్యార్థి సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి నరేష్ గౌడ్, నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓయూ నేత పట్ల నాగరాజు, నిరుద్యోగ జేఏసీ గ్రేటర్ హైదరాబాద్ నాయకులు హేమంత్ చౌదరి, కాకతీయ యూనివర్సిటీ నిరుద్యోగ జేఏసీ నాయకులు సుదగాని మధు గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపడి తాడిచెట్టు ధ్వంసం



నర్సంపేట/దుగ్గొండి, నేటిధాత్రి :
దుగ్గొండి మండలంలోని మల్లంపల్లి గౌడ సహకార సంఘం పరిధిలో గల కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాల ఎదురుగా ఉన్న తాడిచెట్టుపై పిడుగు పడతడంతో ధ్వంసం అయ్యింది. మధ్యాహ్నం వీచిన గాలివాన బీభత్సానికి గుండెబోయిన సంతోష్ గౌడ్ కు చెందిన తాడిచెట్టుపై పిడుగు పడింది. అక్కడ ఎవ్వరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. పిడుగుపాటుకు చెట్టు ధ్వంసం కావడంతో ఆర్థికంగా నష్టం జరిగిందని సంతోష్ గౌడ్ తెలిపారు.

# అదుపుతప్పి చెట్టుకు ఢీకొట్టిన పాఠశాల బస్సు



రామడుగు, నేటిధాత్రి:
కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలోని ఒక ప్రైవేటు పాఠశాలకు చెందిన బస్సు అదుపుతప్పి చెట్టుకు డికొట్టిన ఘటన దేశరాజుపల్లి గ్రామ శివారులో జరిగినది. గోపాలరావుపేట గ్రామం నుండి కరీంనగర్ కు వెళుతున్న క్రమంలో వర్షం పడగా ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును తప్పించబోయి ప్రైవేటు పాఠశాల బస్సు టైర్ రోడ్డు క్రిందకి దిగగా బస్సు అదుపుతప్పి చెట్టుకు డికొట్టినదని బస్సులోని ఉపాధ్యాయులు తెలిపారు. ఈసమయంలో బస్సులో ప్రయాణిస్తున్న ఉపాధ్యాయులకు స్వల్ప గాయాలయ్యాయి. పాఠశాల బస్సు డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో పెద్ద ప్రమాదం తిప్పినట్టు బస్సులోని ఉపాధ్యాయులు తెలియజేశారు.

# ఓపెన్ కాస్ట్ బ్లాస్టింగ్ వల్ల దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



భూపాలపల్లి, నేటిధాత్రి :
గుర్రంపేట ఎస్సి కాలనీ ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తామని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. గురువారం భూపాలపల్లి మండలం గుర్రంపేట గ్రామశివారు లోని ఎస్సి కాలనీ ప్రజలు సింగరేణి సంస్థ ఓపెన్ కాస్ట్ వల్ల ఇళ్లు పగుళ్లు ఏర్పడుతున్నాయని, బ్లాస్టింగ్ వల్ల పెద్ద పెద్ద రాళ్లు వస్తున్నాయని భయభ్రాంతులకు గురవుతూ జీవనం సాగించాల్సి వస్తుందని తమకు న్యాయం చేయాలని చేసిన ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ ఆ గ్రామాన్ని సందర్శించారు. గుర్రంపేట గ్రామ ఎస్సి కాలనీకి సమీపంలో ఉన్న సింగరేణి ఓపెన్ కాస్ట్ లో జరుగుతున్న బాంబు పేలుళ్లతో దెబ్బతిన్న ఇళ్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజులు పాటు సింగోణి ఓపెన్ కాస్ట్ లో బాంబు పేలుళ్ళు సమయంలో సంబంధిత సింగరేణి అధికారులు, ఆర్డీఓ, ఎంపిడిఓ, ఎంపిఓ పంచాయతీ కార్యదర్శితో పాటు ప్రజలు పాల్గొని మూడు రోజులు పరిశీలించి ఎంత మేరకు ఈ బ్లాస్టింగ్ ప్రభావం ఉంటుంది, ఏ మేరకు నష్టం వాటిల్లుతుందో, అంచనా వేసి పూర్తి నివేదికను అందజేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బ్లాస్టింగ్ వల్ల ఇళ్ళు పగిలి పోతున్నాయని, పశువులు చనిపోతున్నాయని, పెద్ద పెద్ద బొగ్గు పెల్లలు పడుతున్నాయని ప్రజలు జిల్లా కలెక్టర్ కు తెలుపగా, నెగిటివ్ ప్రభావం లేదని సింగరేణి అధికారులు చెప్పిన సమాధానంపై కలెక్టర్ మాట్లాడుతూ బ్లాస్టింగ్ వల్ల ఇళ్లు పగుళ్లు వస్తున్నాయి కదా నిజమా కాదా చెప్పాలని సింగరేణి అధికారులకు సూచించారు. సింగరేణి అధికారులు డేంజర్ మార్కు కు అవతల బ్లాస్టింగ్ చేస్తున్నామని చెప్పిన అంశంపై కలెక్టర్ స్పందిస్తూ మనిషికి భౌతికంగా కలిగే అనుభవం వేరే ఉంటుందని, మీరు బ్లాస్టింగ్ చేయకపోతే ఇక్కడ ఎందుకు పగుళ్లు వస్తున్నాయని దానికి సమాధానం చెప్పాలని సింగరేణి అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామ ప్రజలతో కలెక్టర్ మాట్లాడుతూ ఓపెన్ కాస్ట్ వల్ల జరుగుతున్న నష్టాన్ని అధికారులతో అంచనా వేసి సింగరేణి సంస్థ ద్వారా నష్టం వాటిల్లిన ప్రతి ఇంటికి అలాగే పంటలకు, పశువులకు అన్నింటికీ నష్టపరిహారం ఇప్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అంతకు ముందు భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఓపెన్ కాస్ట్ ఉపరితల గనీ పరిధిలో భూములు కోల్పోతున్న గడ్డి గాని పల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామంలోని ఇళ్లలో రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో జరుగుతున్న కొలతలను పరిశీలించి గ్రామస్థులతో మాట్లాడారు. నిర్దేశిత కొలతల ప్రకారం గడ్డి గాని పల్లి గ్రామస్థులకు నష్టపరిహారం అందించి ఆర్ అండ్ అర్ ప్యాకేజీ కింద గ్రామాన్ని తరలించి అన్ని మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ మంగిలాల్, సింగరేణి జీఎం హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ గురువులచే ఆశీస్సులు పొందిన నేతి మహేష్,రుద్రమదేవి కుటుంబ సభ్యులు



కూకట్పల్లి, నేటిధాత్రి :
ఆది జగద్గురు పంచాచార్య యుగ మనోత్సవము బసవేశ్వర ప్రథమ జయంతోత్సవము సందర్భంగా గురు వారం రోజు శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హైదర్నగర్ భ్రమరాంబ మల్లికార్జున ఫంక్షన్ హాల్‌లో నేడు ప్రము ఖ గురువులైన శ్రీ శ్రీ శ్రీ 1008 జగద్గురు సిద్ధ లింగ రాజదేసి కేంద్ర శివాచార్య మహెూత్సవములు శ్రీమద్ శివ చార్య స్వాముల ఆధ్వర్యంలో అఖిల భారత వీరశైవ లింగాయత్ మహాసభ కార్యక్రమ ము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరశైవ ప్రముఖులలో నేడు గురువులచే ప్రముఖ కుటుంబీకులు నేతి మహేష్,రుద్రమదేవి గురువు ఆశీస్సులు పొంది వారి పరిపూర్ణ దీవెనలు నిండు మనసుతో ఆశీర్వదించిన వారి చేతులు కాళ్లకు పాదాభివందనాలు చేయడంతో వారు పావనులైనట్టు గురువు ఇచ్చిన ఆశీర్వాదాలు తమకెంతో సంబరాన్నిచ్చా యని నేతి మహేష్ కుటుంబ సభ్యులు అభిప్రాయపడినట్లు వారు మీడియాతో వారి మనసులోని భావాన్ని వ్యక్తపరిచా రు. వారితో ఫోటోలను దిగి ఘనంగా సన్మానాలు చేసుకోవడం జరిగింది. మ హేష్,వారి కుటుంబ సభ్యులకు గురువుల చేత పూర్తిస్థాయిలో వారి ఆశీస్సులు పొందడం మాకు భగవంతుని దీవెనలు ఇచ్చినంత ఆనందంగా అనిపించిందని వేదిక పైన ఆసీనులైన ఆ కుటుంబ సభ్యులు తెలియజేసుకోవడం ఆనందం గా అనిపించింది.

# విషవాయువులు వెదజల్లే విద్యా హెర్బ్ కారం మిల్లు మాకొద్దు

➤మూకుమ్మడిగా కదిలిన మరిపెడ గ్రామస్తులు
➤మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్ ,జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు అందజేత



మరిపెడ, నేటిధాత్రి :
మరిపెడ మున్సిపల్ కేంద్రంలో గత కొంతకాలంగా విషవాయువులు వెదజల్లుతున్న విద్యా హెర్బ్స్ ఫ్యాక్టరీ ను తక్షణమే మూసివేయాలని మరిపెడ గ్రామస్థులు డిమాండ్ చేశారు. గురువారం మున్సిపల్ కేంద్రంలోని డా. బీమ్ రావు అంబేద్కర్ విగ్రహం వద్ద తొలుత సమావేశమై మున్సిపల్ కమిషనర్ వెంకటస్వామికి విద్యా హెర్బ్స్ మూలాన గ్రామంలో జరుగుతున్న అనర్థాలు, ప్రజల అరోగ్య దుస్థితిపై వివరించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ రాజుకు వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరము జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అద్వైత్ కుమార్‌కు విద్య హెర్బ్స్ మూలాన మరిపెడతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లోని ప్రజల ఆరోగ్యంపై దుష్ప్రభావం కలుగుతుందని వివారించారు. ఇప్పటికే కారం మిల్లు వ్యర్థాలతో గ్రామం శివారులోని నల్లచెరువు కలుషితమై,చేపల ఉత్పత్తి పూర్తిగా దెబ్బ తిందన్నారు. నీళ్ళు కలుషిత మై మూగ జీవాలు నీళ్ళు తాగటం లేదన్నారు. ఫ్యాక్టరీ వ్యర్థాల వలన సమీపంలోని పంట పొలాలు,మామిడి తోటల్లో ఉత్పత్తి తగ్గిందన్నారు. అక్రమ సమాచారంతో వివిధ ప్రభుత్వ శాఖల అనుమతులను తెచ్చుకొని మిర్చి ఫ్యాక్టరీ నిర్మించారని కలెక్టర్ కు పిర్యాదు చేశారు. ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న విద్య హెర్బ్స్ మిర్చి ఫ్యాక్టరీని పూర్తిగా మూసివేయాలని కోరారు. కార్యక్రమంలో కార్యక్రమంలో గంట్ల గోవర్ధన్ రెడ్డి,డాక్టర్ అజీజ్, దేవరశెట్టి లక్ష్మీనారాయణ, వేర్మరెడ్డి ప్రవీణ్ రెడ్డి, కుడితి నరసింహారెడ్డి, పర్వతం చంద్రశేఖర్, ఉడుగుల రాజు, వంగవీటి భరత్, ఉప్పల సతీష్ గంధం భద్రయ్య, బాషిపంగు శివ, వెన్నె భరత్, బాలనాగు శివ శంకర్, అజయ్ చారి, బాల కృష్ణ చారి, సాదిక్, గంధం వీరన్న,నిర్మల రాజు ,గంధసిరి చొక్కం తదితరులు పాల్గొన్నారు.

# వెంగలాపూర్‌లో ఘనంగా పోచమ్మ బోనాలు



గొల్లపల్లి, నేటిధాత్రి:
జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం వెంగలాపూర్ గ్రామంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మహిళలు పెద్ద పోచమ్మ అమ్మవారికి బోనాల కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించి మొక్కులు చెల్లించినారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మగ్గిడి లక్ష్మణాచారి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వర్షాకాలంలో నిర్వహించే కార్యక్రమాన్నిఈరోజు మా గ్రామంలోని పెద్ద పోచమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించడం జరిగింది. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆ పోచమ్మ అమ్మవారిని వేడుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు లక్ష్మణాచారి, మాజీ సర్పంచ్ బలభక్తుల అనిత కిషన్, సంఘ సభ్యులు గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్స్‌కి పని భారం తగ్గించాలి

➤జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం ఇచ్చిన ఆశ వర్కర్స్
➤సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రమేష్



భూపాలపల్లి, నేటిధాత్రి :
జిల్లా రాష్ట్ర ప్రభుత్వ ఆసుపత్రుల్లో వెంటనే ఆశాలకు రెస్టరూం ఏర్పాటు చేయాలి. ఇప్పటికే రెస్ట్రూంలు కేటాయించిన ఇతరులకు ప్రవేశం ఉండకూడదు. ఆశాలకే కేటాయించబడాలి. 12 2022, 2023, 2024 సం?ల లెప్రసీ సర్వే పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలి. 2024 మార్చి 3-5 వరకు 3 రోజుల పల్స్ పోలియో డబ్బులు చెల్లించాలి. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల విధులు నిర్వహించిన డబ్బులు వెంటనే చెల్లించాలి. టెన్త్, ఓపెన్ టెన్త్, ఇంటర్, ఓపెన్ ఇంటర్, డిగ్రీ, టెట్, గ్రూప్ 1.2 తదితర ఎగ్జామ్స్ సందర్భంగా ఆశాలకు వేస్తున్న డ్యూటీలకు డబ్బులు చెల్లించాలి. ఆశాల పారితోషికాల గైడ్లెన్స్ కు భిన్నంగా ఏఎప్పి తదితర టార్గెట్స్ ఎక్కువ కేసులు నమోదు చేయాలని ఆశాలను వేధింపులకు గురిచేస్తున్న జిల్లా అధికారుల పైన చర్యలు తీసుకోవాలి. గత ప్రభుత్వ హామీ ప్రకారం ప్రసూతి సెలవులు కల్పిస్తూ వెంటనే సర్క్యులకు జారీ చేయాలి. 16. ఆశాలకు ప్రతి సంవత్సరం 20 రోజులు వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు ఇవ్వాలి. ఆశాలకు 6 నెలలు వేతనంతో కూడిన మెడికల్ సెలవులు ఇవ్వాలి. ఆశాలకు సంసం, జిఎన్ఎం ప్రమోషన్ సౌకర్యం కల్పించాలి. వెయిటేజ్ మార్కులు వెంటనే నిర్ణయించాలి. 3 సం?ల పెండింగ్ యూనిఫామ్ వెంటనే ఇవ్వాలి. ఇలాంటి ఆలస్యం జరగకుండా చూడాలి. క్వాలిటీతో కూడిన యూనిఫామ్ సకాలంలో ఇవ్వాలి. పారితోషికం లేని పనులు చేయించవద్దు. బిపి, షుగర్ టెస్టు, ఎస్సిడీ, అలా కార్డ్స్ తదితర పవస్ ఎంల పనులను ఆకాలతో చేయించవద్ద ఈ కార్యక్రమంలో తిరుమల, శైలజ, రాజేశ్వరి. సరిత, శారద, కుమారి, రమ, జయప్రద 300 మంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు..

# నీట్ ఎంట్రెన్స్ ఎగ్జామ్‌లో అవకతవకలు

➤పది రోజుల ముందే రిజల్ట్ విడుదల చేశారని ➤ఎన్ఎస్‌యూఐ రాస్తారోకోలి




జమ్మికుంట, నేటిధాత్రి :
జమ్మికుంట బస్టాండ్ వద్ద నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలను సవరించాలని రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు వాసాల సుధీర్, ఎన్ ఎస్ యు ఐ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్వేజ్ మహమ్మద్ ఆధ్వర్యంలో జమ్మికుంట ఆర్ఓబి బ్రిడ్జి వద్ద రాస్తారోకో ధర్నా నిర్వహించడం జరిగింది. పోలీసులు జోక్యం చేసుకొని ధర్నా రాస్తారోకో ను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ హుజరాబాద్ నియోజకవర్గ కార్యనిర్వాహక అధ్యక్షులు సజద్ మొహమ్మద్ ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ 2016లో నీట్ అనే పరీక్షను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది ఇది ఎంబీబీఎస్ చదవడం కోరకై ఎంట్రెన్స్ పరీక్షగా నీటిను నిర్వహించారు అందులో ఎన్ టి ఏ అనే సంస్థ నేడు ఈ పరీక్షల ఫలితాల విడుదలలో అవకతవకలు చేస్తూ ఈనెల 14వ తేదీన విడుదల కావలసిన పరీక్ష ఫలితాలను 10 రోజుల ముందుగానే విడుదల చేయడానికి ఇది ముమ్మాటికి స్కామ్ అని తేటతెల్లమైంది దీనిపై దేశవ్యాప్తంగా ఎన్ఎస్యుఐ మరియు యూత్ కాంగ్రెస్ శ్రేణులంతా కలిసి భారీ స్థాయిలో పోరాటాలు చేస్తున్న ప్రస్తుత ప్రభుత్వం విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థుల జీవితాలను ఎంబిబిఎస్ సీటును వారు బ్యాంకులలో లోన్లు తీసుకొని వారి బంగారాన్ని సైతం కుదపెట్టి వాళ్ళ పిల్లల భవిష్యత్తును బంగారమయం చేయాలనే ఉద్దేశంతో వారు రెండు సంవత్సరాలు అప్పులు చేసి నీటి కోచింగ్ లకు పంపిన కూడా నేడు ఈ ప్రభుత్వం వారిపై కనీస కనికరం లేకుండా చేస్తుందని నీటి పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చాంద్ పాషా , ఫయాజ్ , అనిల్, సురేష్ వేణు , శశి, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ రైస్ కుక్కర్ వాడుతున్నారా?

## క్యాన్సర్ బారిన పడుతారని వైద్యుల హెచ్చరిక



**జైపూర్, నేటిధాత్రి:**
ఇటీవల ఎక్కువమంది ఎలక్ట్రికల్ రైస్ కుక్కర్లోనే అన్నం వండుతున్నారు. ఒకప్పుడు పట్టణంలో ఉన్న ఈ అలవాటు ఇప్పుడు పల్లెలకు కూడా తాకింది. అయితే ఎలక్ట్రికల్ రైస్కుక్కర్లో వండిన ఆహారం తింటే అనర్థాలు చోటు చేసుకుంటాయని వైద్యులు చెబుతున్నారు. వంటల్లో అల్యూమినియం పాత్రలు వాడకపోవడమే మంచిది. ముఖ్యంగా ఎలక్ట్రికల్ రైస్ కుక్కర్లో వండిన అన్నం తినడం వల్ల అతి చిన్న వయసులోనే కాళ్లనొప్పులు, కీళ్ల నొప్పులు, నడుం నొప్పి వస్తుందని వైద్యులు చెబుతున్నారు. ఎలక్ట్రికల్ రైస్ కుక్కర్ పాత్ర టాక్సిన్ మెటల్తో తయారవుతుంది. ఇందులో అన్నం ఉడికిం చడం వల్ల అందులోని పోషకాలు కనుమరుగవుతాయి. నాన్ స్టిక్ కోటింగ్ ఉన్న రైస్ కుక్క ర్లను అస్సలు వాడొద్దని వైద్య నిపుణులు చెడుతున్నారు. నాన్ స్టిక్ వస్తువులను వినియోగించి వంట చేసే సమయంలో అందులోంచి ప్రమాదకరమైన కెమికల్స్ విడుదలవుతాయి. ఇవి క్యాన్సర్కు దారి తీస్తాయి. సాధ్యమైనంత వరకు ఎలక్ట్రికల్ రైస్ కుక్కర్లను వాడకపోవడం మంచిది. రాగి సంకటి, రాగి జావ, జొన్న రొట్టెలు, కొర్రలతో అల్పాహారం చేసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకునే ప్రయత్నం చేయాలి. అన్నం త్వరగా వండాలనుకున్నప్పుడు ప్రెజర్ కుక్కర్లో వండితే ఆరోగ్యానికి మేలు. కరెంట్ ఆధారంగా ఉడికిన ఆహారం తీసుకోక పోవడమే మంచిది. మట్టిపాత్రలు, లేదా స్టీల్ పాత్రల్లో అన్నం ఉడికించుకుని తీసుకోవడం మేలు. మట్టిపాత్రల్లో అన్నం ఉడికించడం వల్ల మట్టిలోని పోషకాలు ఆహారానికి మరింత రుచిని ఇస్తాయి. ప్రెజర్ కుక్కర్లో అన్నం ఉడికించడం వల్ల పోషకాలు ఆవిరి రూపంలో కరిగిపోకుండా ఉంటాయి.

# కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



**చిట్యాల, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రం లోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం రోజున భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మండల ంలో విస్తృతంగా పర్యటించారు. పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్ల కొరకు రాష్ట్ర ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం పేరిట అందిస్తున్న రూ. 1,00,116 లను భూపాలపల్లి నియోజకవర్గంలోని చిట్యాల మండలంలో ని చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెక్కులను లబ్ధిదారులకు అందజేసి గ్రూపు ఫోటోలు దిగారు. అనంతరం ఆయా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. గత పాలకుల కంటే భిన్నం గా మా(కాంగ్రెస్) ప్రభుత్వం ప్రజాచేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చి తీరుతామన్నారు. ప్రతీ పేద కుటుంబానికి కూడా సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని, ఎలాంటి పైరవీలు, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా చూస్తామని అన్నారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయా మండలాల అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుట్ల తిరుపతి ఎంపిటిసి దబ్బట అనిల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య జిల్లా కార్యదర్శి మధువంశీకృష్ణ టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్ పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ అందజేసిన బివి. శివ శంకర్ రావు

**కొల్చారం (మెదక్), నేటిధాత్రి :**
ఏప్రిల్ నెలలో హత్నూర మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన దివ్యాంగులకు స్లాట్ బుక్ చేయించి సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన సదరం క్యాంపుకు తీసుకెళ్లిన వారిలో ఈరోజు సిరిపురం గ్రామానికి చెందిన సంగన్న గారి వీర గౌడ్కు వికలాంగుల ధ్రువపత్రాలను సంగారెడ్డి జిల్లా భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు శివ శంకర్ రావు అందజేశారు. ఏప్రిల్ నెలలో హత్నూర మండలంలో చేపట్టిన దివ్యాంగుల సదరం క్యాంపు 12 మందికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. అందులో వివిధ గ్రామాలకు చెందిన 8 మందికి ఈరోజు ఇవ్వడం జరిగిందని అన్నారు. ధృవపత్రాలు పొందిన వారికి పెన్షన్ రావడం వల్ల వారికి ప్రతి నెల నెల మందుల ఖర్చులకోసం ఎవ్వరి పైన ఆధారపడకుండా వారే



తెచ్చుకునే సౌలభ్యం లభించిందన్నారు. దివ్యాంగులకు సేవ చేయడం జీవితంలో ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు.వారు ఇచ్చే దీవెనలు, ఆశీస్సులు మరింత రెట్టింపుతో ముందుకు సాగడానికి ఉపయోగపడుతుందని. సిరిపురం మాజీ సర్పంచ్ మచ్చ నరేందర్ మాట్లాడుతూ దివ్యాంగుల కష్టాన్ని చూడలేక శివశంకర్ రావు దృష్టికి తీసుకెళ్లగా వారు దగ్గరుండి సర్టిఫికెట్ ఇప్పించారన్నారు. శివ శంకర్ రావు కు వ్యాంగుల కుటుంబాలు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మచ్చ నరేందర్, వెంకట్ రెడ్డి, నరోత్తం రెడ్డి నగేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ దందా ఆగేదెన్నడు?

- ప్రైవేట్ లో వేటు తప్పదా
- ఇష్టా రాజ్యంగా పెంచుతున్న ఫీజులు
- చోద్యం చూస్తున్న విద్యా శాఖ అధికారులు
- పాఠశాలలో నే పుస్తకాలు కొనాలి అని ఒత్తిడి
- విద్యా హక్కు చట్టం 2009 ఏమాయే
- ఫీజులు పెరిగినా టీచర్ల జీతాలు అంతంత మాత్రమే
- తెలంగాణ టీచర్ ప్రైవేట్ ఫోరమ్ మండిపాటు

**హనుమకొండ, నేటిధాత్రి :**
ప్రభుత్వ పాఠశాల లో కనీస వసతులు ఉండవని,ఉపాధ్యాయులు తక్కువ సంఖ్య లో ఉంటారని,తమ పిల్లవాడి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టరని అనే మానసిక ఆలోచనతో సామాన్య తల్లి దండ్రులు ఎంతో కష్టపడి ,తమకంటే గొప్ప స్థాయి లో తమ పిల్లలుండాలి అనే ఉద్దేశ్యం తో ప్రయివేటు పాఠశాల కు పంపిస్తే,వారి రక్తాన్ని జలగ లాగ పీల్చి పిప్పి చేస్తున్నారు కార్పొరేట్ యాజమాన్యాలు. విద్య అందరికీ అవసరం అని,ఆ అవసరం కోసం తల్లిదండ్రులు ఏమైనా చేస్తారు అని ,ఒక అవకాశ వాదంతో , ప్రైవేట్ యాజమాన్యాలు విచ్చలవిడిగా దోపిడీ చేస్తున్నాయి. పుస్తకాలు, ఏకరూప దుస్తులు, బెల్టులు ఆఖరికి షూ కూడా మా పాఠశాల్లో కొనాలని ఒత్తిడి చేస్తూ, సగటు మధ్య తరగతి కష్టాన్ని ఒక వైపు జలగా లా పీలుస్తున్న, విద్య శాఖ అధికారులు మాత్రం చోద్యం చూస్తూ,కేవలం ప్రెస్ నోట్ లకే ప్రాధాన్యం ఇస్తూ,చరవాణి లో సంప్రదిస్తే అందుబాటు లో లేకపోవడం,ఒక వేళ ఉన్నా యాజమాన్యాల కు వంత పాడుతున్నారు అంటేనే అర్థం చేసుకోవచ్చు,వారి మధ్యల ఉన్న సఖ్యత,అవినాభావ ఆర్థిక సంబంధం.విద్య హక్కు చట్టం 2009 ఏమైంది,ఫీజుల నియంత్రణ కోసం వేసిన చట్టాలు ఏవి,జీవో ఎం ఎస్ నంబర్ 1 1994 ప్రకారం వసూలు చేసిన ఫీజులో సగం టీచర్లకు జీతాల రూపం లో చెల్లించాలి.ఎన్ని ప్రభుత్వాలు మారిన టీచర్ల జీవితాలు, జీతాలు మారక పోగ, యాజమాన్యాల అర్థికి దోపిడీ ఎక్కువవుతుంది. ప్రైవేట్ యాజమాన్యాలకు అండగా అటు ప్రభుత్వం, ఇటు విద్యా శాఖ అధికారులు తోడు గా ,అండగా ఉండటం తో వాళ్ల అరాచకాలకు అంతులేకుండా పోతుంది. ఆర్టీఏ అధికారులు సైతం ప్రతీ సంవత్సరం వెహికల్ యొక్క నాణ్యత,వాటి సామర్థ్యత,ఫస్ట్ ఎయిడ్ కిట్ ఉండాలి వాహనం లో,అనే కనీస



జాగ్రత్త లు తీసుకోకుండా విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.స్థానిక విద్యా శాఖ అధికారులకు తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరమ్ తరపున ఎన్ని సార్లు వినతి పత్రం ఇచ్చినా,నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరించే తీరు హాస్యాస్పదం. ఈ సంధర్బంగా తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరమ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు చంద్రగిరి సునిల్ కుమార్ మాట్లాడుతూ,వేసవి కాలం లో వేతనం ఇవ్వక,ఏప్రిల్ లో చివరి 7 రోజులు కూడా వేతనం చెల్లించకుండా, ఈపిఎఫ్, , పీ ఎఫ్,కనీసం గుర్తింపు కార్డు ఇవ్వక, అనుమతి లేని,యాజమాన్యాలు ప్రైవేట్ టీచర్ యొక్క శ్రమను దోపిడీ చేస్తూ,జీవోలను తుంగలో తొక్కుతూ,అటు రాజకీయ నాయకుల అండతో,ఇటు విద్యా శాఖ అధికారుల అండదండలతో ఇష్టా రీతిన వ్యవహరిస్తూ, విద్యార్థులను,వాళ్ళ తల్లిదండ్రుల ను సైతం ఇంతగా దగా,మోసం చేస్తుంటే,చాలా కలతగా ఉందన్నారు.
ఇప్పటికైనా కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ఈ ఫీజుల నియంత్రణ చట్టం,టీచర్ల వెతలు, వేతనాల విషయాల్లో దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.లేని పక్షాన తెలంగాణా ప్రైవేట్ టీచర్స్ ఫోరమ్ తరపున విద్యా శాఖ అధికారుల కార్యాలయాల ముట్టడి, సంబంధిత పాఠశాలల ముందు ధర్నా , ఆందోళన కార్యక్రమాలు చేడతామని హెచ్చరించారు.

# మెగా జాబ్ మేళా గ్రాండ్ సక్సెస్

- యువత ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి
- సిరిసిల్ల జాబ్ మేళాలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- పోలీసుల శాఖ ఆద్వర్యంలో నిర్వహణ
- హాజరైన కలెక్టర్ అనురాగ్ జయంతి,ఎస్పీ అఖిల్ మహాజన్
- మెగా జాబ్ మేళాకు విశేష స్పందన, సుమారు 8000 మంది హాజరు.



**సిరిసిల్ల (నేటిధాత్రి):**
యువత ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. సిరిసిల్ల పట్టణ కేంద్రంలోని కల్యాణి లక్ష్మి ఫంక్షన్ హాల్ లో గురువారంహాఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళకు ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి,ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు.
జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగ నివారణ ఫౌండేషన్ సహకారంతో 60కి పైగా కంపెనీలతో 1000 ఉద్యోగ అవకాశాలతో మెగా జాబ్ మేళ నిర్వహణకు కృషి చేసిన జిల్లా ఎస్పీ, పోలీస్ యంత్రాగాన్ని విప్ అభినందించారు. మెగా జాబ్ మేళాకు ముందుగా ఆన్లైన్లో పేర్లు నమోదు చేసుకున్న సుమారు 8000 మంది యువత పెద్ద సంఖ్యలో మేళాకు తరలిరాగా, ఆరువైకిహా పైగా వివిధ కంపెనీలకు చెందిన హెచ్.ఆర్లు వచ్చి యువతకు సంబంధించి విద్యార్హతలను బట్టి ఇంటర్వ్యూలు నిర్వహించి సెలెక్ట్ అయినవారికి తమ సంస్థల్లో పనిచేసేందుకు నియామక పత్రాలను అందించారు.
అనంతరం విప్ మాట్లాడ్డుతు... డ్రగ్ రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని,యువత ఉద్యోగ అవకాశాలని అందిపుచుకోవాలని,కష్టపడి పనిచేయాలనుకునే యువత కోసం ఉద్యోగ అవకాశాలు క్యూ కడుతాయని పేర్కొన్నారు. వారం రోజులపాటు పోలీస్ అధికారులు, సిబ్బంది నిరుద్యోగులకు అవగాహన సమావేశాలు నిర్వహించి, విజయవంతం చేశారని కొనియాడారు. శాంతి భద్రతలు కాకుండా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే ప్రయత్నం పోలీస్ వారు చేయడం అభినందనీయమని వివరించారు.
రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు



తీసుకుంటుందని తెలిపారు. ఇప్పటికే 30 వేల నియామకాలు చేశామని వెల్లడించారు. ఇటీవల గ్రూప్ - 1 పరీక్ష నిర్వహించామని, త్వరలో మెగా డీ ఎస్ సి చేపట్టనున్నామని తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా యువతకు వివిధ వృత్తుల్లో శిక్షణ ఇప్పించి సర్టిఫికెట్ అందించి స్థానికంగా, ఇతర దేశాల్లో ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంతున్నామని పేర్కొన్నారు. దుబాయ్ ప్రతినిధులతో పిలిపించి, అక్కడ కంపెనిలకు ఉపయోగ పడేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తామని వివరించారు.
జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడ్డుతు.. యువత కోసం జాబ్ మేళ నిర్వహించిన ఎస్పీ, పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలిపారు.యువత తమకు అందిన అవకాశాలను అందిబుచ్చుకోని తమకు అనుకూలంగా మార్చుకోని ఉద్యోగాల్లో రాణించాలని,కష్టపడి పనిచేయడం అనేది ఒక అలవాటుగా మార్చుకోవడంతో పాటు, ఏ ప్రాంతంలో అయిన పనిచేసేందుకు సిద్ధపడివుండాలన్నారు.
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడారు... యువతను సన్మార్గంలో నడిపించేందుకు వివిధ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు.వెయ్యి కిలో మీటర్ల ప్రయాణం కూడా మొదటి అడుగుతోనే ప్రారంభం అవుతుందని, అలాగే యువత ఖాళీగా వుండకుండా తన విధ్యార్హతకు తగిన ఉద్యోగం కోసం ఎదురుచూడకుండా, వచ్చిన ఉద్యోగంలో ప్రతిభ కనబర్చడం ద్వారా యువత అనుకున్న లక్ష్యాలను సాధించడం సులవుతుందని, వచ్చిన అవకాశాలను అందిబుచ్చుకోని ముందుకు సాగిపోవాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో డిఎస్పీ లు చంద్రశేఖర్ రెడ్డి, నాగేంద్రచారి, మురళి కృష్ణ, సి.ఐ లు రఘుపతి, శ్రీనివాస్, వీరప్రసాద్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఆర్.ఐ లు యాదగిరి, రమేష్, స్పెషల్ బ్రాంచ్ సి.ఐ అనిల్ కూమార్, సిబ్బంది, వివిధ కంపెనీల హెచ్. ఆర్ లు నిరుద్యోగ నివారణ ఫండేషన్ సిబ్బంది యువత పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే జీఎస్ఆర్



**చిట్యాల, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని కాంగ్రెస్ నాయకులు బుర్ర సునంద మల్లేష్ గౌడుల ఏకైక పుత్రిక శ్రీజ నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి, మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గడ్డం కొమ రయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కిష్ట య్య ,కాంగ్రెస్ జిల్లా కార్య దర్శి ముకిరాల మధు వంశీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తడక కుమార్, టేకుమట్ల జడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మూలశంకర్ గౌడ్ ఎంపిటిసి దబ్బేట అనిల్ జిల్లా కాంగ్రెస్ నాయకులు చిలుకల రాయ కొమురు, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు అల్లకొండ కుమార్, బీసీ సెల్ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు గంగాధర్ రవి, చిలుముల మొగిలి, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కువైట్ అగ్నిప్రమాద భారతీయ మృతులకు పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అశ్రునివాళు



**ఖమ్మం, నేటిధాత్రి:**
ఎడారి దేశం కువైట్లో భారతీయ కార్మికులు నివాసముండే అపార్ట్మెంట్ నందు జరిగిన అగ్ని ప్రమాదంలో మృతి చెందిన చెందిన 42 మంది భారతీయ మృతులకు పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాకం శ్యామ్ బాబు, కార్మిక నేత మంద వెంకటేశ్వర్లు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈరోజు గురు వారం ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నందు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారతీయ మృతులకు కొవ్వొత్తులు వెలిగించి అశ్రు నివాళులు అర్పించా రు. అనంతరం వారు మాట్లాడుతూ. కువైట్ లోని మంగాఫ్ లో ఉన్న అల్ మంగాఫ్ అనే ఆరంతస్తుల భవనాన్ని ఎన్ బిటీసి కంపెనీ అద్దెకు తీసుకుందని భవనంలో సుమారు 195 మంది కార్మికులు నివసిస్తున్నారని వారిలో ఎక్కువ సంఖ్యలో కేరళ, తమిళనాడు, ఉత్తరాది రాష్ట్రాలకు చెందినవారు ఉన్నారని తెలిపారు. భవనంలో నివాసము ంటున్న కార్మికులంతా గాఢ నిద్రలో ఉన్న సమయంలో బుధవారం తెల్లవారుజామున భవనంలో ఒక్క సారిగా మంటలు చెలరేగడం మాటలతో పాటు పొగ దట్టంగా వ్యాపించడం వలన ఊపిరాడక ఎక్కువ మంది కార్మికులు మృత్యువాత పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపిందని మృతుల్లో 42 మంది భారతీయులు ఉండటం మరింత బాధాకరమైన విషయమన్నారు. అగ్ని ప్రమాద ఘటన మృతుల కుటుంబాలకు ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వాలు అన్ని విధాలా సహాయసహకారాలు అందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ధుర్గేష్, గోపాల్, గోవర్ధన్ కుటుంబరావు, శైలంద్ర, జానకి రామయ్య, లింగయ్య,, రామనాథం, మూర్తి, వెంకట్ బాబు. మాధవి, కళ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి పరాకాష్ట..

## రామగుండం బల్దియాలో డీజిల్ బాగోతం...

- ట్యాంకులో తక్కువ... రికార్డులో ఎక్కువ..
- డీజిల్ లేక డంపింగ్ యార్డ్ వద్దే ఆగిపోయిన వాహనం..
- స్వయంగా డంపింగ్ యార్డ్ వద్ద ఆగిపోయిన వాహనం దగ్గరికి వెళ్లిన 25వ డివిజన్ కార్పోరేటర్...
- విజిలెన్స్ విచారణకు 25 వ డివిజన్ కార్పొరేటర్ నగునూరి సుమలత- రాజు డిమాండ్

**రామగుండం, నేటిధాత్రి :**
రామగుండం కార్పొరేషన్ లో అవినీతికి పరాకాష్టగా గురువారం ఓ సంఘటన చోటు చేసుకుంది. గత కొద్దిరోజులుగా రామగుండం కార్పొరేషన్ లో డీజిల్ దందా బాగోతంపై ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో అందుకు నిదర్శనంగా గోదావరి డంపింగ్ యార్డ్ వద్ద పెట్రోల్ లేక వాహనం నిలిచిపోయింది. పారిశుద్ధ్య వాహనాలలో డిజిల్ తక్కువ పోస్తూ... రికార్డుల్లో ఎక్కువ రాస్తూ చేతివాటం ప్రదర్శిస్తున్న సదరు సెక్షన్ అధికారి వ్యవహారంపై 25 వ డివిజన్ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. డీజిల్ దందాపై విజిలెన్స్ విచారణకు డిమాండ్ చేశారు. రామగుండం కార్పొరేషన్ లో 25వ డివిజన్ కు సంబంధించిన వాహనం ఈరోజు గోదావరి సమీపంలో పెట్రోల్ లేక నిలిచిపోయిన వాహనం పరిస్థితి కార్పొరేషన్ లో తనంగా డీజిల్ పెట్రోల్ అధికారిని నియమించిన అధికారులు మరి గతంలో ఆయనే అవినీతికి నిదర్శనం రామగుండం కార్పొరేషన్ లోని సుమారు 20 రోజుల కింద మేము చెప్పినప్పటికీ చెత్త తీసే వాహనాలు సమయానికి రావడం లేదు కూతురు మంత్రంగా పనిచేస్తున్నారు అని చెప్పినప్పుడు స్వయంగా డ్రైవర్స్ నాకు పెట్రోల్ పోయడం లేదు సరిపోయే విధంగా వెహికల్ ఎక్కడ పడితే అక్కడ ఆగిపోయే పరిస్థితి ఉందని చెప్పినప్పుడు ఈరోజు స్వయంగా మేము డంపింగ్ యార్డ్ సమీపంలో మరి వాహనం ఆగిపోయి ఉన్న పరిస్థితిని చూస్తే ఈ విధంగా కనబడుతుంది మరి ఇక్కడ ఉన్న అధికారులు పాలకులు కలిసి పెట్రోల్ డీజిల్ పై అవినీతి జరుగుతుంది అన్నప్పుడు మరి రామగుండం కమిషనర్ అలాంటిది ఏమీ జరగడం లేదు ఇంకా బిల్లులు తక్కువ చేశాము అని గొప్పలు చెప్పుకోవడం జరుగుతుంది గతంలో కంటే ఇప్పుడు నడిచే వాహనాలు సుమారు



40% తగ్గిపోయినప్పటికీ బిల్లులు మాత్రం యధావిదంగా 16 లక్షల రూపాయలు బిల్వయితుంది మరి ఇది అవినీతి కాదని మేము ఈరోజు స్వయంగా ఇదే నిదర్శంగా చెబుతూ మరి ఇలాంటి అధికారులు ఉన్న ప్రాంతం అభివృద్ధి జరగక అవినీతి జరిగే అవకాశం ఉన్నదని



తెలియజేస్తున్న వచ్చే కాలమంతా వర్షాకాలం కాబట్టి మరి రోగాల బారిన పడకుండా ఈ ప్రాంత ప్రజల బాగు చూడాలని తెలియజేస్తూ ఇప్పటికైనా ఉన్నత అధికారులు జిల్లా స్థానిక సంస్థల ఐఏఎస్ గారు జిల్లా కలెక్టర్ గారు చొరవ తీసుకొని ఇలాంటి అధికారులపై ప్రత్యేక నిగా పెట్టి ఏదైతే వాహనాలు నడుస్తున్నాయో వాటికి రీడింగ్ మైంటైన్ చేసి ఆ విధంగా డీజిల్ పెట్రోలు చేయాలని మరి ఎందుకంటే ఈ అధికారులు అధికార పార్టీకి చెందిన వాహనాలలో మరి పోస్టు బంకు యజమానికి వేరు వేరు బంకులు ఉన్న సందర్భంలో మరి అధికార పార్టీకి చెందిన వాహనాలు వేరే బంకులు డీజిల్ పోస్తూ ఆ పోస్టు డీజిల్ దీనిలో కొట్టే బిల్లును కొంత అధికార పార్టీ నాయకులకు పోస్తూ మిగతా అధికారుల జేబులకు చేరుతుందని ఇలాంటి అధికారులపై విజిలెన్స్ ఎంక్వాయిరీ ఏసీబీ విచారణ కూడా జరిపించాలని డిమాండ్ చేస్తున్న...నగునూరి సుమలత-రాజు కార్పొరేటర్, 25వ డివిజన్, రామగుండం నగరపాలక సంస్థ.




# జీ7 సదస్సుకు మోదీ

## అమెరికా అధ్యక్షుడు బైడెన్‌ను కలవనున్న ప్రధాని!

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:** మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మోదీ తొలి విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. ఇటలీలో జరుగనున్న జీ7 సదస్సులో మోదీ పాల్గొంటారు. ఈ నెల 13 నుంచి 15 వరకు ఇటలీలోని అపూలియో వేదికగా ఈ సమావేశం జరుగుతున్నది. ఉక్రెయిన్ యుద్ధంతోపాటు ఇజ్రాయెల్ దాడులతో శిథిలమవుతున్న గాజా స్ట్రిప్‌ను ఆదుకునేందుకు, యుద్ధాలను ఆపేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించనున్నారు. ఈ సమావేశానికి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయేల్ మేక్రాన్, జపాన్ ప్రధాని ఫుమియో కిషిదా, కెనడా ప్రధాని జస్టిన్ ట్రుడో, ఇటలీ ప్రధాని జార్జియా మెలానీ తదితరులు హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడితో ప్రధాని మోదీ భేటీ అయ్యే అవకాశం ఉన్నది. ఇదే విషయమై అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జాక్ సల్లివన్ మాట్లాడుతూ.. బైడెన్ ప్రధాని మోదీని కలవాలని భావిస్తున్నారని చెప్పారు. అయితే ఈ భేటీకి షెడ్యూల్ ఇంకా ఖరారు కాలేదన్నారు. ఇరువురు నేతలు కలుసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు.



## శరీర ఉష్ణోగ్రత పెరిగితే గుండెకు హాని!

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:** వయోజనుల శరీర ఉష్ణోగ్రత పెరిగితే, వారి గుండె గోడలకు రక్త ప్రవాహం పెరుగుతుందని, ఫలితంగా గుండె ఒత్తిడికి గురవుతుందని తాజా అధ్యయనం వెల్లడించింది. గుండెపై ఒత్తిడిని నిరోధించేందుకు చల్లని ప్రదేశాల్లో ఉండటం శ్రేయస్కరమని తెలిసింది. 'అన్నల్స్ ఆఫ్ ఇంటర్నల్ మెడిసిన్' జర్నల్‌లో ఈ అధ్యయన నివేదిక ప్రచురితమైంది. 20 మంది యువ ఆరోగ్యవంతులు, 21 మంది ఆరోగ్యంగా ఉన్న నడి వయస్కులు, 20 మంది కరోనరీ ఆర్టెరీ డిసీజ్ (సీఏడీ)తో బాధ పడుతున్న వృద్ధులు ఈ అధ్యయనంలో పాల్గొన్నారు. వీరి శరీర ఉష్ణోగ్రతలను 1.5 డిగ్రీల సెల్సియస్ వరకు పెంచి, పరిస్థితులను పరిశీలించారు. సీఏడీతో బాధపడుతున్న ఏడుగురి రక్త నాళాలు బంధింపబడటం వల్ల గుండెకు రక్త ప్రవాహంలో అడ్డంకులు ఏర్పడినట్లు వెల్లడైంది. అయినప్పటికీ వీరిలో అలాంటి లక్షణాలు కనిపించలేదు. గుండెకు ఆక్సిజన్‌తో కూడిన రక్తాన్ని కరోనరీ ఆర్టెరీస్ సరఫరా చేస్తాయి. ఈ కరోనరీ ఆర్టెరీస్‌ను కుంచించుకుపోయేలా కానీ, అడ్డంకులు ఏర్పడేలా కానీ చేసేదే సీఏడీ వ్యాధి. ఈ నాళాల్లో కొలెస్ట్రాల్ సహా పాచిని పేరుకుపోయేలా చేస్తుంది. ఫలితంగా గుండె కండరాలకు రక్త ప్రవాహం పరిమితమవుతుంది.





## ఇంటి పునాదులే భారీ బ్యాటరీలు

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:** భవన నిర్మాణ రంగంలో వాడుతున్న కాంక్రీట్ విప్లవాత్మక మార్పులను తీసుకురాబోతున్నది. డాక్టర్ డేమియన్ స్టెఫానియుక్ ఆధ్వర్యంలో మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఐటీ) పరిశోధక బృందం దీని కోసం కృషి చేస్తున్నది. ఎంఐటీ, హార్వర్డ్ విశ్వవిద్యాలయాల్లో జరిగిన పరిశోధనల్లో కాంక్రీట్‌ను విద్యుత్తు నిల్వ సాధనంగా ఉపయోగించవచ్చునని గుర్తించారు. సిమెంట్, నీరు, కార్బన్ బ్లాక్‌లతో ఈ కాంక్రీట్‌ను తయారు చేయవచ్చని శాస్త్రవేత్తలు చెప్పారు. ఈ నిల్వ సాధనం సాధారణ బ్యాటరీకి ప్రత్యామ్నాయం కాదని తెలిపారు. వారి పరిశోధనల ప్రకారం%ా% సౌర శక్తి, గాలి వంటి పునరుద్ధరణీయ మార్గాల నుంచి వచ్చిన విద్యుత్తును నేరుగా వినియోగించుకోగా, మిగిలిన విద్యుత్తును నిల్వ చేయడానికి ఈ సూపర్ కెపాసిటర్ ఉపయోగపడుతుంది. సోలార్ ప్యానల్స్ సామర్థ్యం జత కలిసిన ఆఫ్‌గ్రిడ్ హౌస్‌గా దీనిని చెప్పవచ్చు. నిల్వ చేసిన విద్యుత్తును రాత్రి వేళ వాడుకోవచ్చు. కాంగ్రిడ్ పవర్ సిస్టమ్‌తో, యుటిలిటీ కంపెనీతో ఏ విధంగానూ అనుసంధానం జరగని దానిని ఆఫ్‌గ్రిడ్ హౌస్ అంటారు. లిథియం బ్యాటరీలతో పర్యావరణానికి హాని జరుగుతుంది. ఇది పరిమితంగా అందుబాటులో ఉంటుంది. దీనికి ప్రత్యామ్నాయంగా కార్బన్, సిమెంట్ సూపర్ కెపాసిటర్స్ విప్లవాత్మక మార్పులు తీసుకొస్తాయి.

## ఉద్యోగినులతో ఎలాన్ మస్క్ శృంగారం!



**న్యూయార్క్, నేటిధాత్రి:** స్పేస్‌ఎక్స్ సీఈవో ఎలాన్ మస్క్‌పై వాల్‌స్ట్రీట్ జర్నల్‌లో సంచలన కథనం ప్రచురితమైంది. మస్క్ తన కంపెనీలో పని చేసిన ఇద్దరు ఉద్యోగినులతో శృంగారంలో పాల్గొన్నాడని, తనతో పిల్లల్ని కనాలని వారిపై ఒత్తిడి చేశాడని ఈ కథనం పేర్కొన్నది. స్పేస్‌ఎక్స్‌లో పని చేసి 2013లో బయటకు వచ్చేసిన ఓ మహిళ మస్క్‌పై ఈ ఆరోపణలు చేశారు. ప్రపంచం జనాభా సంక్షోభంలో ఉందని, అధిక ఐక్యూ కలిగిన పిల్లలను కనాలని మస్క్ చెప్పేవాడని మహిళ పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి వీరి మధ్య జరిగిన సంభాషణను సైతం ఈ కథనంలో ప్రచురించారు. అంతేకాదు, స్పేస్‌ఎక్స్, టెస్లా కంపెనీల్లో మస్క్ మహిళా వ్యతిరేక వాతావరణం సృష్టించాడని సైతం ఈ కథనం పేర్కొన్నది. మస్క్‌పై ఈ తరహా వివాదాస్పద ఆరోపణలు రావడం కొత్తేమీ కాకపోవడం గమనార్హం.

# ఇంట్లో అగ్నిప్రమాదం
## ఇద్దరు పిల్లలు సహా ఐదుగురు మృతి

**లక్నో, నేటిధాత్రి:** ఒక ఇంట్లో అగ్నిప్రమాదం జరిగింది. ఈ సంఘటనలో ఇద్దరు పిల్లలు సహా ఐదుగురు మరణించారు. మహిళ, చిన్నారి గాయపడ్డారు. ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బెహతా హాజీపూర్ గ్రామంలోని ఓ ఇంట్లో బుధవారం రాత్రి అగ్నిప్రమాదం జరిగింది. గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఇంట్లో మంటలు చెలరేగాయి. బిల్డింగ్ మొదటి, రెండో అంతస్తుకు అవి వ్యాపించాయి. దీంతో ఆ అంతస్తుల్లోని నివాసితులు మంటలు, పొగల్లో చిక్కుకు న్నారు. కాగా, అర్ధరాత్రి వేళ సమాచా రం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. మంటలను ఆర్పివేశారు. ఆ బిల్డింగ్ నివాసితులను కాపాడారు. అగ్నిప్రమాదం జరిగిన ఇంట్లో ఐదుగురు మరణించినట్లు పోలీసులు



తెలిపారు. ఏడు నెలల శిశువు, ఏడేళ్ల బాలిక, వృద్ధులు, పెద్దలు మృతుల్లో ఉన్నట్లు చెప్పారు. గాయపడిన మహిళ, చిన్నారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినట్లు వివరించారు. అగ్నిప్రమాదానికి కారణంపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# కోన్ ఐస్‌క్రీమ్‌లో మనిషి వేలు

**డేస్క్, నేటిధాత్రి:** ముంబైకి చెందిన ఓ వైద్యుడికి ఊహించని అనుభవం ఎదురైంది. ఐస్ క్రీమ్ ఆర్డర్ చేస్తే అందులో మనిషి వేలు వచ్చింది. ఈ ఘటనపై అతడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ముంబైలోని మలాడ్ ప్రాంతంలో నివాసం ఉంటున్న ఓ యువ వైద్యుడు ఓర్లెమ్ బ్రెండన్ సెర్రావోకి ఐస్‌క్రీమ్ తినాలనిపించింది. దీంతో వెంటనే తన ఫోన్ తీసుకుని ఫుడ్ డెలివరీ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో ఐస్ క్రీమ్ ఆర్డర్ పెట్టేశాడు. యుమ్మో ఐస్ క్రీమ్స్ షాప్‌నుంచి మూడు యుమ్మో ఫ్లేవర్డ్ బటర్‌స్కోచ్ కోన్ ఐస్‌క్రీమ్‌ను ఆర్డర్ పెట్టాడు. నిమిషాల్లో ఐస్ క్రీమ్స్ కూడా ఇంటికి డెలివరీ అయ్యాయి. ఎంతో ఆశతో దాన్ని తీసుకుని తినడం మొదలు పెట్టాడు. ఇంతలో నాలుకకు ఏదో గట్టి పదార్థం తగులుతున్నట్లు అనిపించింది. అది ఏదైనా నట్ లేదా చాక్లెట్ ముక్క కావొచ్చని ముందుగా భావించాడు. కానీ, అనుమానం వచ్చి ఐస్‌క్రీమ్‌ను పరిశీలించగా.. 2 అంగులాల మనిషి వేలు కనిపించింది. దీంతో



అతడు ఒక్కసారిగా నిర్ఘాంతపోయాడు. వెంటనే మలాడ్‌లోని పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. వైద్యుడి పిర్యాదుపై స్పందించిన పోలీసులు వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## హై టెన్షన్ విద్యుత్ స్తంభం ఎక్కిన మోహన్ బాబు

**హైదరాబాద్, నేటిధాత్రి:** మద్యం తాగి వచ్చిన భర్తను భార్య మందలించింది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన భర్త హై టెన్షన్ విద్యుత్ స్తంభాన్ని ఎక్కాడు. ఈ ఘటన హైదరాబాద్ సైదాబాద్ పరిధిలోని శంకేశ్వర్ బజార్‌లో నిన్న రాత్రి చోటు చేసుకుంది. సైదాబాద్ సింగరేణి కాలనీలో మోహన్ బాబు(25) తన భార్యతో కలిసి నివాసం ఉంటున్నాడు. అయితే బుధవారం రాత్రి మోహన్ బాబు పీకల దాకా మద్యం సేవించి ఇంటికి వచ్చాడు. మద్యం ఎందుకు తాగొచ్చవని భార్య బాబును మందలించింది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన బాబు.. శంకేశ్వర్ బజార్‌లో ఉన్న ఓ హై టెన్షన్ విద్యుత్ స్తంభాన్ని ఎక్కాడు. మోహన్‌బాబును గమనించిన స్థానికులు విద్యుత్ శాఖ అధికారులకు, పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు, విద్యుత్ శాఖ



అధికారులు.. బాబును కిందకు దించారు. అనంతరం అదుపులోకి తీసుకుని పోలీసు స్టేషన్‌కు తరలించారు. భార్య మందలించడం వల్లే విద్యుత్ స్తంభం ఎక్కినట్లు బాబు ఒప్పుకున్నాడు. భార్యాభర్తలకు పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహించి ఇంటికి పంపించేశారు.

## మిగులు జలాల విడుదలను హిమాచలే రుజువు చేసుకోవాలి

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:** సుప్రీం కోర్టు జూన్ ఆరున జారీ చేసిన ఆదేశాల మేరకు హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం 137 క్యూసెక్కుల మిగులు జలాలను విడుదల చేస్తున్న విషయాన్ని ఆ ప్రభుత్వమే రుజువు చేయాలని ద అప్పర్ యమున రివర్ బోర్డు (యూవైఆర్‌బీ) సర్వోన్నత న్యాయస్థానానికి తెలిపింది. ప్రస్తుతం దేశ రాజధాని ఎదుర్కొంటున్న నీటి సమస్య పరిష్కారానికి 137 క్యూసెక్కుల మిగులు జలాలను దేశ రాజధాని ఢిల్లీతో పాటు హర్యానాకు విడుదల చేయాలంటూ సుప్రీం కోర్టు హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. అయితే ఈ ఆదేశాల ప్రకారం అది



నీటిని విడుదల చేస్తున్నది, లేనిదీ అంచనా వేసే పరిస్థితిలో బోర్డు లేదని యూవైఆర్‌బీ తన అఫిడవిట్‌లో స్పష్టం చేసింది.

# కువైట్‌లో భారీ అగ్ని ప్రమాదం..
## 41 మంది భారత వలస కార్మికుల దుర్మరణం



**డేస్క్, నేటిధాత్రి:** కిక్కిరిసిన భవనంలో ప్రాణాలు తీసిన పొగ దుబాయ్: కువైట్‌లోని మంగఫ్ సిటీలో బుధవారం ఉదయం 6 గంటలకు భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. డైరెక్టర్ జనరల్ ఆఫ్ క్రిమినల్ ఎవిడెన్స్ మేజర్ జనరల్ ఈద్ అల్ ఓవీహాన్ తెలిపిన వివరాల ప్రకారం.. ఎన్‌బీటీసీకి చెందిన 6 అంతస్తుల భవనంలో చెలరేగిన మంటల్లో అక్కడికక్కడే 35 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 30 మంది గాయపడ్డారు. వారిలో దవాఖానలో చికిత్స పొందుతూ ఆరుగురు కన్నుమూశారు. వీరంతా భారతీయ వలస కార్మికులే. వంట గదిలో ప్రమాదం జరిగిందని, అనంతరం మంటలు వ్యాపించాయని పోలీసులు తెలిపారు. ప్రమాదంలో ఇరుక్కుపోయి అక్కడ వెలువడిన పొగ పీల్చడం వల్ల పలువురు కార్మికులు చనిపోయినట్టు తెలుస్తున్నది. భవనంలో దాదాపు 160 మంది కార్మికులు పని చేస్తున్నారు. చికిత్స పొందుతున్నవారిని కువైట్‌లోని భారత రాయబారి ఆదర్శ్ పరామర్శించి సంపూర్ణ సహకారం అందజేస్తామని తెలిపారు. మృతుల కుటుంబాలకు విదేశాంగ మంత్రి జైశంకర్ ప్రగాఢ సంతాపం తెలిపారు. ప్రమాదం జరిగిన భవనంలో కార్మికులు కిక్కిరిసి ఉన్నారని పోలీస్ అధికారి ఒకరు తెలిపారు.






# కాల్పుల ఘటనపై పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో సల్మాన్ ఖాన్

బాలీవుడ్ స్టార్ నటుడు సల్మాన్ ఖాన్ ఇంటి వద్ద ఇటీవలే కాల్పుల ఘటన కలకలం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై ముంబై క్రైమ్ బ్రాంచ్ పోలీసులు దర్యాప్తును ముమ్మరంగా సాగిస్తున్నారు. ఇందులో భాగంగా కాల్పుల ఘటనపై సల్మాన్ ఖాన్, అతడి సోదరుడు అర్బాజ్ ఖాన్ వాంగ్మూలాలను తీసుకున్నట్లు ఓ అధికారి పీటీఐకి తెలిపారు. ఘటన జరిగిన రోజు ఇంట్లోనే ఉన్నట్లు సల్మాన్ పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో తెలిపారు. రాత్రి పార్టీ కారణంగా ఆలస్యంగా పడుకున్నానని.. తెల్లవారుజామున బుల్లెట్ శబ్దాలతో నిద్రలేచినట్లు సల్మాన్ పోలీసులకు వెల్లడించారు. నలుగురు సభ్యుల క్రైమ్ బ్రాంచ్ బృందం జూన్ 4న సల్మాన్ నివాసం ఉండే బాంద్రాలోని గెలాక్సీ అపార్ట్‌మెంట్‌ను సందర్శించినట్లు అధికారి తెలిపారు. నటుడితోపాటు అతడి సోదరుడి స్టేట్‌మెంట్ రికార్డ్ చేసుకున్నట్లు చెప్పారు. సల్మాన్ వాంగ్మూలాన్ని దాదాపు నాలుగు గంటల పాటు నమోదు చేయగా.. అతని సోదరుడి స్టేట్‌మెంట్‌ను రెండు గంటలకుపైగా రికార్డ్ చేసినట్లు అధికారి తెలిపారు. ఈ సందర్భంగా క్రైమ్ బ్రాంచ్ అధికారులు వారిని దాదాపుగా 150 ప్రశ్నలు అడిగినట్లు సదరు అధికారి వెల్లడించారు. ఏప్రిల్ 14న ముంబైలోని బాంద్రా ఏరియాలోని సల్మాన్ ఖాన్ నివాసం ఉండే గెలాక్సీ అపార్టుమెంట్ దగ్గర కాల్పులు కలకలం సృష్టించిన విషయం తెలిసిందే. బైక్‌పై వచ్చిన ఇద్దరు ఆగంతకులు మూడు రౌండ్ల కాల్పులు జరిపి పారిపోయారు. కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు అపార్ట్‌మెంట్స్ వద్ద సీసీటీవీ ఫుటేజీని పరిశీలించి ఆ దృశ్యాల ఆధారంగా.. నిందితుల్ని గుజరాత్‌లో అదుపులోకి తీసుకున్నారు. కాల్పులు జరిపిన నిందిలుల్ని విక్కీ గుప్తా, సాగర్ పాల్‌గా గుర్తించారు. అనంతరం వీరికి ఆయుధాలు సరఫరా చేశారన్న ఆరోపణలపై అనూజ్ తపన్, సోను సుభాశ్ చందర్‌ను అదుపులోకి తీసుకున్నారు. మొత్తంగా ఈ కేసులో ఆరుగురిని అరెస్ట్ చేశారు. వారిలో ఒకరైన అనుజ్ థాపన్ అనే నిందితుడు మే 1న పోలీసు లాకప్‌లో ఆత్మహత్య చేసుకున్నాడు.

# కమల్‌హాసన్

## థగ్‌లైఫ్ షూట్‌లో ప్రమాదం



ఉలగనాయగన్ కమల్‌హాసన్ మణిరత్నం కాంబినేషన్‌లో వస్తోన్న తాజా చిత్రం 'థగ్ లైఫ్' ఖఒ%234 ప్రాజెక్టుగా వస్తోన్న ఈ మూవీలో కోలీవుడ్ స్టార్ హీరో శింబు, పాపులర్ మాలీవుడ్ యాక్టర్ జోజు జార్జ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారని తెలిసిందే. ఐశ్వర్యలక్ష్మి, త్రిష, ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తుండగా.. గౌతమ్ కార్తీక్, దుల్కర్ సల్మాన్, జయం రవి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఫ్సీను చిత్రీకరిస్తుండగా.. జోజు జార్జ్ ఎడమ కాలికి గాయమైంది. దీంతో వెంటనే ఆయన్ను ఆస్పత్రికి తరలించి చికిత్సనందించారు. డాక్టర్లు జోజు జార్జ్ కాలికి పట్టీ వేశారు. స్టిక్ సాయంతో నడుచుకుంటూ వెళున్న స్టిల్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. తమ అభిమాన నటుడు త్వరగా కోలుకోవాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నారు జోజుజార్జ్ అభిమానులు. మేకర్స్ ఇప్పటికే థగ్ లైఫ్ టీంతో డిజైన్ చేసిన వీడియో నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ చిత్రానికి ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని కమల్ హాసన్–ఉదయనిధి స్టాలిన్ సమర్పణలో రాజ్‌కమల్ ఫిలిం ఇంటర్నేషనల్, రెడ్ జియాంట్ మూవీస్, మద్రాస్ టాకీస్ బ్యానర్లపై కమల్ హాసన్–ఆర్ మహేంద్రన్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. శింబు పాత్ర ఎలా ఉండబోతుందో తెలియజేస్తూ.. అంటూ విడుదల చేసిన వీడియోలో శింబు తన మార్క్ చూపించేందుకు ఇన్నోవాలో కొత్త క్రిమినల్ రూపంలో పిస్తోల్ చేతబట్టుకొని స్టైలిష్ ఎంట్రీ ఇస్తున్న విజువల్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి.

# రెండు వారాల ముందే ప్రేక్షకులను పలకరించనున్న దేవర?



ఎన్టీఆర్ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో రూపొందిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'దేవర' నిర్మాణం నుంచే ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతున్నది. రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో జాన్వీకపూర్ కథానాయికగా నటిస్తుండగా, సైఫ్‌అలీఖాన్ కీలక పాత్రలో కనిపించనున్నారు. విస్మరణకు గురైన ఓ తీర ప్రాంతం నేపథ్యంలో హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. దసరా కానుకగా అక్టోబర్ 10న ప్రేక్షకుల ముందుకురానుంది. కాగా ఈ సినిమా రిలీజ్ డేట్ విషయంలో ఓ ఆసక్తికరమైన న్యూస్ ఫిల్మ్ సర్కిల్స్‌లో వినిపిస్తున్నది. అనుకున్న సమయానికంటే రెండు వారాల ముందుగానే 'దేవర' ప్రేక్షకుల్ని పలకరించబోతున్నాడని సమాచారం. సెప్టెంబర్ 27కు ఈ చిత్రాన్ని ప్రీపోన్ చేయబోతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. అదే తేదీకి పవన్‌కల్యాణ్ 'ఓజీ' విడుదల కావాల్సి ఉంది. అయితే షూటింగ్‌లో ఆలస్యం కారణంగా రిలీజ్‌ను వాయిదా వేశారు. ఇప్పుడు అదే తేదీకి 'దేవర' రానుందనే టాక్ వినిపిస్తున్నది. అయితే ఇవి కేవలం ఊహాగానాలు మాత్రమేనని, చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన వచ్చినప్పుడే ఈ విషయంలో స్పష్టత వస్తుందని చెబుతున్నారు. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ పతాకాలపై సుధాకర్, హరికృష్ణ కె ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ స్వరకర్త.

# అల్లు అర్జున్ పుష్ప ది రూల్ టీం క్రేజీ న్యూస్

టాలీవుడ్‌తోపాటు పాన్ ఇండియా, గ్లోబల్ మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న మోస్ట్ ఎక్జయిటింగ్ ప్రాజెక్ట్ పుష్ప ది రూల్ సుకుమార్ దర్శకత్వంలో పుష్ప ఫ్రాంఛైజీలో వస్తున్న సీక్వెల్‌లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ టైటిల్ రోల్ పోషిస్తున్నాడు. కన్నడ భామ రష్మిక మందన్నా మరోసారి శ్రీవల్లిగా సందడి చేసేందుకు రెడీ అవుతోంది. రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నుడు. తాజాగా పుష్ప ది రూల్ షూటింగ్ అప్‌డేట్ ఒకటి నెట్టింట హల్ చల్ చేస్తోంది. లేటెస్ట్ టాక్ ప్రకారం జూన్ 13 నుంచి షూటింగ్ రామోజీ ఫిలిం సిటీలో ప్రారంభం కానుంది. ఈ అప్‌డేట్‌తో ఫుల్ ఖుషీ అవుతున్నారు అభిమానులు. ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్న నేపథ్యంలో బన్నీ టీం ఇప్పటికే మ్యూజికల్ ప్రమోషన్స్ మొదలుపెట్టింది. ఇప్పటికే రిలీజ్ చేసిన పుష్ప ఫస్ట్ సింగిల్ పుష్ప పుష్ప నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. మరోవైపు ఇటీవలే తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ, బెంగాలీ భాషల్లో లాంచ్ చేసిన పుష్ప సెకండ్ సింగిల్ సూసేకి %ూశీశీంవనఱ% మూవీ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తూ మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతోంది. పుష్ప ది రూల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



# దిశా పటానీకి స్పెషల్ బర్త్ డే విషెస్ తెలిపిన 'కల్కి' టీమ్

ప్రభాస్ అభిమానులతో పాటు పాన్ ఇండియా మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం 'కల్కి 2898 . ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో దీపికా పదుకొనే, దిశా పటానీ హీరోయిన్‌లుగా నటిస్తున్నారు. అయితే నేడు దిశా పటానీ పుట్టినరోజు ఈ సందర్భంగా మేకర్స్ బర్త్ డే విషెస్ తెలుపుతూ దిశా పటానీ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇక ఈ చిత్రంలో దిశా రోక్సి పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాకు మహానటి ఫేమ్ నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తుండగా.. వైజయంతి మూవీస్ బ్యానర్‌పై అశ్విన్ దత్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాడు. ఈ చిత్రం జూన్ 27న ప్రేక్షకుల ముందుకు సినిమా రానుంది. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, పశుపతి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.





# గోపీచంద్ యాక్షన్ హంగామా

యాక్షన్ హీరోగా ప్రేక్షకుల్లో మంచి ఇమేజ్‌ను సంపాదించుకున్నారు గోపీచంద్. మరో వైపు కుటుంబ కథా చిత్రాలతో ప్రేక్షకుల్ని అలరిస్తున్నారు. బుధవారం ఆయన జన్మదినం. ఈ సందర్భంగా గోపీచంద్ తాజా చిత్రం 'విశ్వం' నుంచి స్పెషల్ బర్త్‌డే పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో గోపీచంద్ స్పోర్ట్స్‌బైక్ నడుపుతూ ట్కస్టైలిష్ లుక్స్‌తో ట్రెండీగా కనిపిస్తున్నారు. శ్రీను వైట్ల దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, చిత్రాలయం స్టూడియోస్ పతాకాలపై టీజీ విశ్వప్రసాద్, వేణు దోనేపూడి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. దర్శకుడు శ్రీనువైట్ల తనదైన మార్క్ యాక్షన్, కామెడీ అంశాలతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారని, గోపీచంద్ పాత్ర సరికొత్త పంథాలో ఉంటుందని చిత్ర బృందం పేర్కొంది. యాక్షన్‌తో పాటు వినోదాత్మక అంశాలతో ఈ చిత్రం ప్రేక్షకుల్ని మెప్పిస్తుందని దర్శకుడు శ్రీనువైట్ల తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: కేవీ గుహన్, సంగీతం: చైతన్ భరద్వాజ్, సమర్పణ: దోనెపూడి చక్రపాణి, దర్శకత్వం: శ్రీను వైట్ల.






# నిత్యకు స్వర్ణం

హైదరాబాద్, ఆట ప్రతినిధి: బెంగళూరు వేదికగా జరుగుతున్న ఇండియన్ గ్రాండ్‌ప్రి-3లో తెలంగాణ యువ అథ్లెట్ గందె నిత్య స్వర్ణ పతకంతో మెరిసింది. బుధవారం జరిగిన మహిళల 200మీటర్ల రేసును నిత్య..24.23సెకన్లలో ముగించి అగ్రస్థానంలో నిలిచింది. కావేరి (కర్ణాటక, 24.38సె), అభినయ (తమిళనాడు, 24.39సె) వరుసగా రజత, కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు.



# వివాదాస్పద గోల్‌పై ఫిఫాకు లేఖ

ఢిల్లీ: ఫిఫా వరల్డ్ కప్-2026 క్వాలిఫికేషన్ ఆసియా జోన్‌లో మూడో రౌండ్‌కు ముందంజ వేయాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో భారత్ ఓడగా.. ఈ మ్యాచ్‌లో ఖతార్ చేసిన వివాదాస్పద గోల్‌పై ఆలిండియా ఫుట్‌బాల్ సమాఖ్య (ఏఐఎఫ్ఎఫ్).. ఫిఫాతో పాటు ఆసియా ఫుట్‌బాల్ సమాఖ్య (ఏఎఫ్‌సీ)కు లేఖ రాసింది. మంగళవారం రాత్రి ఖతార్‌తో జరిగిన మ్యాచ్ 72వ నిమిషంలో ఆ జట్టు ఆటగాడు యూసెఫ్ ఐమెన్ చేసిన గోల్ వివాదాస్పదమైంది. గోల్ లైన్ అవతల పడ్డ బంతిని అందుకున్న యూసుఫ్ గోల్ కొట్టినా రిఫరీ మాత్రం దానిని సరైనదిగానే గుర్తించడంతో వివాదం రాజుకుంది. దీనిపై ఏఐఎఫ్ఎఫ్ స్పందిస్తూ.. 'ఖతార్‌తో మ్యాచ్ ఓడటం భారత ఫుట్‌బాల్ అభిమానులను తీవ్రంగా నిరాశపరిచింది. అయితే ఆటలో గెలుపోటములు సహజం. కానీ క్రీడా స్ఫూర్తి చాలా ముఖ్యం. మాకు జరిగిన అన్యాయంపై విచారణ జరిపించాలని కోరుతున్నాం' అని లేఖలో పేర్కొంది.



# కలిసి ఆడనున్న నాదల్-అల్కారజ్



మ్యాడ్రిడ్: ప్రపంచ టెన్నిస్ అభిమానులకు స్పెయిన్ దిగ్గజం రఫెల్ నాదల్, యువ సంచలనం కార్లొస్ అల్కారజ్ శుభవార్త చెప్పారు. రాబోయే పారిస్ ఒలింపిక్స్‌లో ఈ ఇద్దరూ డబుల్స్ విభాగంలో జోడీ కట్టనున్నారని స్పెయిన్ టెన్నిస్ సమాఖ్య బుధవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. నాదల్‌ను ఆరాధించే అల్కారజ్.. ఇటీవలే ఫ్రెంచ్ ఓపెన్ నెగ్గిన విషయం విదితమే. ఒక్కొక్కరుగా ఆడితేనే ప్రత్యర్థులను చుక్కలు చూపించే ఈ ఇద్దరూ.. కలిసి ఆడనుండటంతో అది అభిమానులకు కన్నుల పండుగే కానుంది.

# భారత షట్లర్ల శుభారంభం
## ఆస్ట్రేలియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ

సిడ్నీ, ఆస్ట్రేలియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్లు శుభారంభం చేశారు. పురుషుల, మహిళల సింగిల్స్ విభాగాల్లో పలువురు తొలి రౌండ్ విఘ్నాన్ని విజయవంతంగా దాటారు. బుధవారం జరిగిన మిక్స్‌డ్ డబుల్స్‌లో సుమిత్-సిక్కిరెడ్డి ద్వయం 21-17, 21-19తో లిమ్-వొంగ్ (మలేషియా) ను ఓడించి రెండో రౌండ్‌కు దూసుకెళ్లారు. పురుషుల తొలి రౌండ్‌లో హెచ్ఎస్ ప్రణయ్ 21-10, 23-21 తో కొలెహొ డి ఒలివిర (బ్రెజిల్)ను ఓడించగా కిరణ్ జార్జి 21-17, 21-10తో జియడొంగ్ (కెనడా)ను చిత్తు చేసి రెండో రౌండ్‌కు చేరారు. సమీర్ వర్మ 21-10, 21-10తో (ఆస్ట్రేలియా)ను మట్టికరిపించాడు. మంజునాథ్, రవి, సుబ్రహ్మణ్యన్, అభిషేక్ ఓటమిపాలయ్యారు. మహిళల సింగిల్స్‌లో మాళవిక బన్సోద్ 21-10, 21-8తో భారత్‌కే చెందిన మొపటిని ఓడించగా ఆకర్షి కశ్యప్ 21-14, 21-11తో పొలిన బురొవ (ఉక్రెయిన్)ను చిత్తుచేసింది. అనుపమ ఉపాధ్యాయ 21-14, 23-21తో వాంగ్ లియాంగ్ (మలేషియా)ను ఓడించింది.




# రికార్డు స్థాయిలో వింబుల్డన్ ప్రైజ్‌మనీ

**లండన్,** వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నమెంట్‌కు చెందిన ప్రైజ్‌మనీని పెంచేశారు. ఈ ఏడాది రికార్డు స్థాయిలో 50 మిలియన్ల పౌండ్ల(రూ.534 కోట్లు) ప్రైజ్‌మనీ ఇవ్వనున్నారు. సింగిల్స్ ఛాంపియన్‌కు 2.7 మిలియన్ల పౌండ్లు దక్కనున్నాయి. ఈ విషయాన్ని ఆల్ ఇంగ్లండ్ లాన్ టెన్నిస్ క్లబ్ ప్రకటించింది. గత ఏడాది టోర్నీతో పోలిస్తే ఈ ఏడాది ప్రైజ్‌మనీ సుమారు 11.9 శాతం పెంచేశారు. అంటే ఇది సుమారు 5.3 మిలియన్ల పౌండ్లు ఎక్కువ అని అధికారులు పేర్కొన్నారు. టోర్నీ ఫస్ట్ రౌండ్‌లో ఓడిన ఆటగాడికి 60 వేల పౌండ్లు ఇవ్వనున్నారు. వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ జూలై 1 నుంచి 14వ తేదీ వరకు జరగనున్నది.



# ఇండోపాక్ మ్యాచ్‌కు వేదికైన అమెరికా క్రికెట్ స్టేడియం కూల్చివేత



**న్యూయార్క్,** అమెరికాలో ప్రస్తుతం టీ20 వరల్డ్‌కప్ మ్యాచ్‌లు జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే ఈ టోర్నీ కోసం న్యూయార్క్‌లో నసావు కౌంటీ క్రికెట్ గ్రౌండ్(%చీఱంంఖబ క్ఖుఎఱబఎ%)ను ఆగమేఘాల మీద నిర్మించారు. ఇప్పుడు ఇక ఆ స్టేడియంను కూల్చివేయనున్నారు. న్యూయార్క్ లో జరగాల్సిన మ్యాచ్‌లు ముగియడంతో ఆ స్టేడియాన్ని క్లీన్ చేసేందుకు కసరత్తులు సిద్ధం అయ్యాయి. బుధవారం అమెరికాతో భారత్ ఆడిన మ్యాచే ఆ వేదికలో చివరిది.ఇవాళ్టి నుంచి ఈ పాక్షిక స్టేడియాన్ని క్రమంగా తొలగించనున్నారు. కేవలం వంద రోజుల వ్యవధిలోనే నసావు స్టేడియాన్ని నిర్మించారు. అయితే ఈ పిచ్‌పై ఆడిన అన్ని జట్లు తీవ్ర ఇబ్బందులు పడ్డాయి. అనూహ్యమైన బౌన్స్ ఉన్న ఈ స్టేడియంలో బౌలర్లే పైచేయి సాధించారు. బ్యాటర్లకు పరుగులు తీయడం కష్టం అయ్యింది. మైదానంలో ఉన్న పచ్చికను అడిలైడ్‌ను తీసుకువచ్చి ఇక్కడ పరిచారు. లాంగ్ ఐలాండ్‌లో ఉన్న ఈసన్‌ఓవర్ పార్కులో ఈ స్టేడియాన్ని నిర్మించిన విషయం తెలిసిందే. పది రకాల డ్రాప్ ఇన్ పిచ్‌లతో ఇక్కడ మైదానాన్ని నింపేశారు. దీంట్లో నాలుగు గ్రౌండ్లు ప్రధానమైనవి కాగా, ఆరు శిక్షణ కోసం వాడారు. బుధవారం మ్యాచ్ తర్వాత క్రమ పద్ధతిలో నసావు స్టేడియాన్ని తొలగించనున్నారు. మైదానం నుంచి తీసిన పచ్చిక లాస్ వెగాస్‌కు తరలించనున్నారు. ఆరు వారాల వ్యవధిలో నసావు స్టేడియాన్ని పూర్తిగా నిర్మూలిస్తారు. ఈ స్టేడియం సామర్థ్యం 34 వేలు. జూన్ 9వ తేదీన భారత్, పాక్ మధ్య జరిగిన మ్యాచ్‌కు ఈ స్టేడియం పూర్తిగా నిండిపోయింది. చిత్రవిచిత్రంగా ప్రవర్తిస్తున్న ఈ వేదికగా ఇండియా నాలుగు మ్యాచ్‌లు ఆడింది. బంగ్లాదేశ్‌తో ఇదే మైదానంలో ఓ వార్మప్ మ్యాచ్ కూడా ఇండియా ఆడిన విషయం తెలిసిందే. డ్రాప్ ఇన్ పిచ్‌లపై ఇప్పటి వరకు 8 మ్యాచ్‌లు జరిగాయి. దీంట్లో అన్నీ లో స్కోరింగ్ మ్యాచ్‌లే ఉన్నాయి. తొలి రెండు మ్యాచుల్లో ఏ జట్టు కూడా వంద రన్స్ దాటలేదు. పిచ్ వ్యవహరిస్తున్న తీరుపై అంతర్జాతీయ క్రికెట్ మండలి కూడా ఆగ్రహం వ్యక్తం చేసింది. నసావులో హయ్యెస్ట్ ఛేజ్ ఇండియానే చేసింది. అమెరికాపై భారత్ ఛేజింగ్‌లో 111 రన్స్ స్కోర్ చేసింది. ప్లేయింగ్ ఫీల్డ్ కోసం ఫ్లోరిడాలో పెంచిన ప్రత్యేక గడ్డిని వాడారు. ఇక గ్రాండ్ స్టాండ్స్ కోసం వాడిన సామన్లు అన్నీ ఇటీవల లాస్ వెగాస్‌లో ఫార్ములా వన్ రేస్, గోల్ఫ్ ఈవెంట్లలో వాడినవే ఉన్నాయి. నసావు స్టేడియాన్ని తొలగించేందుకు అక్కడకు భారీ సంఖ్యలో బుల్డోజర్లు కూడా చేరుకున్నాయి.

